తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 33 ❖ Issue - 7 ❖ October 2026

OWN AN
AWARD-WINNING
FRANCHISE
bestbrains
LEARNING CENTERS
NOW ENROLLING!
bestbrains
123-456-0000
bestbrains
123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
MATH
CODING
ABACUS
Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains
LEARNING CENTERS

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TANA — Our Youth are Our Heritage — Est. 1977 — www.tana.org

Volume-33 Issue-7
October 2026

Our Mission

"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"

Associate Editor
Naveen Vasireddy (India)
kathanaveen@gmail.com

*

*

President
Naren Kodali
703-371-5029; president@tana.org

Executive Vice President
Srinivas Lavu
(770) 329-5642; evp@tana.org

Immediate Past President
Niranjan Srungavarapu
(248) 342-6872; pastpresident@tana.org

Secretary
Sunil Pantra
(248) 469-2349; secretary@tana.org

Treasurer
Venkata (Raja) Kasukurthi
(201) 270-8648; treasurer@tana.oerg

Joint Secretary
Lokesh Konidala
(469) 585-9064; jointsecretary@tana.org

Joint Treasurer
Rajesh Yarlagadda
(919) 523-3028; jointtreasurer@tana.org

Community Services Coordinator
Sai Bollineni
(551) 689-1841; communityservice@tana.org

Cultural Services Coordinator
Saisudha Paladugu
(703) 282-7308; culturalservice@tana.org

Women Services Coordinator
Sohini Ayinala
(678) 720-8423; women@tana.org

Special Projects Coordinator
Nagamalleswara Panchumarthy
(60) 372-41437; specialprojects@tana.org

International Coordinator
Krishna Prasad Sompally
(617) 515-5149; internationalcoordinator@tana.org

Sports Coordinator
Siva Linga Prasad Chava
(240) 821-4255; sportscoordinator@tana.org

Health Services Coordinator
Madhuri Yeluri
980-322-5177; healthservices@tana.org

Benefits Coordinator
Venkateswara Rao Singu
(314) 680-8649; benefitscoordinator@tana.org

Media Coordinator
Paramesh Devineni
(860) 593-798; mediacoordinator@tana.org

NRI Students Coordinator
Dr. Uma Aramandla Katiki
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

Social Welfare Coordinator
Suneel Devarapalli
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

Youth Coordinator
Srinivasa Rao Cherukuri
(732) 331-4082; youthcoordinator@tana.org

Education Coordinator
Venkata Rao Adusumalli
(650) 440-2670; educationcoordinator@tana.org

Regional Coordinators

Sudheer Chand Narepalepu - New Jersey
Srinivas Bharthavarapu - New York
Phani Kantheti - Mid Atlantic
Sudheer Kommi - Capital
Ravi Chandra Vadlamudi - Appalachian
Ramprasad Chilukuri - North
Pradeep Kumar Chandanam - Ohio Valley
Ravi Kumar Potla - South Central
Satish Kotapati - DFW
Hemakumar Gotti - Southern California
Mounika Manikonda - New England
Shekar Kollu - Southeast
Rama Krishna Vankina - North Central
Sudheer Unnam - North West
Sriram Sunkari - North West

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



ముఖచిత్రం:
విజయవాడ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రుల సందర్భంగా కృష్ణానది పై తెప్పోత్సవం
ఫోటో: *టి. శ్రీనివాస్ రెడ్డి, FRPS*

పిల్లలకు స్కూల్ బ్యాగ్ కిట్ పంపిణ
16

మహిళా ఆశ్రయ కేంద్రాలకు విరాళం
18

తానా 5కె రన్ విశేషాలు
28-37

ఫిలడెల్ఫియాలో మహిళ క్రికెట్ టోర్నమెంట్
38

నివాళి
సింగీతం శ్రీనివాసరావు
55

ఇంకా...

TANA Foundation Donation Form ... 06
సంపాదకీయం ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
అట్లాంటాలో తానా కళాశాల పరీక్షలు ... 22
ఆస్టిన్ పాఠశాల పునఃప్రారంభం ... 26
ఛార్లెట్‌లో తానా 5కె రన్ ... 28
క్లీవ్‌లాండ్‌లో టీమ్ స్క్వేర్ 5కె వాక్/రన్ ... 32
సెయింట్ లూయిస్‌లో టీమ్ స్క్వేర్ 5కె రన్ ... 36
చెస్ క్రీడాకారులకు తానా శిక్షణ ... 40
ఛార్లెట్‌లో విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్ ... 42
ఉత్సాహంగా 'ఫాల్ కుక్ అవుట్' ... 44
ఇమ్మిగ్రేషన్ 360^0 అవగాహన సదస్సు ... 46
కథ
అపరిష్కృతం
- యజ్ఞజ్యోతి ... 48
వంశీ పాలమారిన జ్ఞాపకాలు
చింతామణి పసలపూడి వచ్చింది ... 60
జ్ఞాపకాలు
అమ్మవారి జాతర
- ఎ. జగన్నాథ శర్మ ... 70
సినిమా -
హీరో కాదు, కథే హీరో
- శ్రీ అట్లూరి & జలపతి ... 72


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

TANA FOUNDATION

Division of Telugu Association of North America (TANA)
A not-for profit organization, Tax ID 36-3060732

To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form

We make a living by what we get; we make a life by what we give.

TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____

Address: ____

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____

Billing Address: ____

CV Code: ________________

Please mail the completed form to:

TANA Foundation
Treasurer
26233 Taft Road,
Novi, MI 48374.

For any questions or comments, please send an email to foundation.chairman@tana.org

సంపాదకీయం

ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల్లో ఆర్థిక పరిస్థితులు గందరగోళంగానే ఉన్నాయి. దానికితోడు యూరప్‌లో కొన్ని దేశాల్లో అసంతృప్తి జ్వాలలు రగులుకుంటున్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఏళ్లుగా నడుస్తూనే ఉంది. మధ్యప్రాచ్యం ఇంకా మండుతూనే ఉంది. దీనివల్ల దాదాపు అన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. అమెరికాలోనూ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎప్పుడు ఏ దేశంలో ఎలా అసంతృప్తి రాజుకుంటుందో ఊహించలేని స్థితి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రవాసులుగా ఈ దేశంలో ఉన్న మనం కొంచెం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే ఈ దేశపు కట్టుబాట్లను, సంప్రదాయాలను గౌరవించాలి, ఈ సంస్కృతితో కలగలిసిపోవాలి. ఈ విషయాల పట్ల తానా సంస్థకి వ్యాకులతతో కూడిన బాధ్యత ఎప్పుడూ ఉంటుంది. అందుకే ఈ నాలుగు ముక్కలు.

1954లో విడుదలైన 'మాయాబజార్' చిత్రంతో సినీజీవితాన్ని ప్రారంభించిన సింగీతం శ్రీనివాసరావుగారు సినీరంగంలో ప్రత్యేకమైన వ్యక్తి. ఏడు వసంతాలకు పైగా సినీరంగంతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారు. చనిపోయే వరకూ సినిమాలు తీస్తూనే ఉన్నారు. మాయాబజార్ సినిమాకి పనిచేసినవారిలో మిగిలిన ఒకరిద్దరిలో ఆయనొకరు. ఆయన మరణంతో ఏడు దశాబ్దాల సినీవైభవం కనుమరుగైపోయింది. వారి స్మృతికి తానాపత్రిక నివాళులు అర్పిస్తోంది.

ఈ సంచిక ముఖచిత్రం తెలుగువారికి ప్రత్యేకమైంది. విజయవాడ కనకదుర్గమ్మవారి దసరా దేవీ నవరాత్రి ఉత్సవాల్లో చివరిరోజు తెప్పోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది. దాన్ని అద్భుతంగా తన కెమెరాలో బంధించినది శ్రీ టి. శ్రీనివాసరెడ్డి. వారికి కృతజ్ఞతలు.

తానా పాఠకులందరికీ దసరా, దీపావళి శుభాకాంక్షలు.

TANA EXECUTIVE COMMITTEE - 2025-2027

Naren Kodali
President

Srinivas Lavu
Executive Vice President

Niranjan Srungavarapu
Past President

Dr. Prasad Nalluri
Foundation Chairman

Sunil Pantra
Secretary

Venkata (Raja) Kasukurthi
Treasurer

Lokesh Konidala
Joint Secretary

Rajesh Yarlagadda
Joint Treasurer

Sai Bollineni
Community Service Coordinator

Saisudha Paladugu
Cultural Service Coordinator

Sohini Ayinala
Women Services Coordinator

Nagamalleswara Panchumarthy
Special Projects Coordinator

Krishna Prasad Sompally
International Coordinator

Sivalinga Prasad Chava
Sports Coordinator

Madhuri Yeluri
Health Services Coordinator

Venkateswara Rao Singu
Benefits Coordinator

Paramesh Devineni
Media Coordinator

Dr. Uma Aramandla Katiki
NRI Students Coordinator

Suneel Devarapalli
Social Welfare Coordinator

Srinivasa Rao Cherukuri
Youth Coordinator

Venkata Rao Adusumalli
Education Coordinator

REGIONAL COORDINATORS

Sudheer Chand Narepalepu
New Jersey

Srinivas Bharthavarapu
New York

Phani Kantheti
Mid Atlantic


Sudheer Kommi
Capital


Ravi Chandra Vadlamudi
Appalachian

Ramprasad Chilukuri
North

Pradeep Kumar Chandanam
Ohio Valley

Ravi Kumar Potla
South Central

Satish Kotapati
DFW

Hemakumar Gotti
Southern California

Mounika Manikonda
New England

Shekar Kollu
South East

Ramakrishna Vankina
North Central

Sudheer Unnam
North West

Sriram Sunkari
North West

TANA BOARD OF DIRECTORS - 2025-2027

Dr. Nagendra Srinivas Kodali
Director

Ravi Potluri
Director

Malli Vemana
Director



Hema C Kanuru
Director

Anil. C. Uppalapati
Director

Bharath Maddineni
Director

Janardhan Nimmalapudi
Director

Venkat Koganti
Director

Naren Kodali
President
Ex Officio Member

Niranjan Srungavarapu
Past President, EC
Ex Officio Member

Srinivas Lavu
Executive Vice President, EC
Ex-Officio Member

Sunil Pantra
Secretary
Ex Officio Member

Venkata (Raja) Kasukurthi
Treasurer
Ex Officio Member

Dr. Prasad Nalluri
Chairman
Ex-Officio Member

Bhakta Balla
Secretary, Ex-Officio
Member

Srinivasa Oruganti
Treasurer
Ex-Officio Member

TANA FOUNDATION 2025-2027

Dr. Prasad Nalluri
Chairman

Bhakta Balla
Secretary

Srinivasa Oruganti
Treasurer

Naren Kodali
President (Ex-Officio)

Srinivasa Kukatla
Foundation Trustee

Raja Surapaneni
Foundation Trustee

Srinivas Yenduri
Foundation Trustee

Ramakrishna Chowdary Allu
Foundation Trustee

Suresh Puttagunta
Foundation Trustee

Sridhar Gottipati
Foundation Trustee

Srinivas Chand Gorrepati
Foundation Trustee

Sreekanth Doddapaneni
Foundation Trustee

Kiran Duggirala
Foundation Trustee

Trilok Kantheti
Foundation Trustee

Sateesh Kommana
Foundation Trustee

Tagore Mallineni
Foundation Trustee

Devendra R Lavu
Foundation Trustee

Satish Meka
Foundation Trustee

Madhukara B. Yarlagadda
Foundation Trustee

రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రైతుకోసం తానా

Donate: https://tana.org/donation/tana/80

RAJA KASUKURTHI TANA Secretary Project Coordinator	**RAMANA ANNE** Rythu Kosam Chair (704) 245-3891	**Dr. JANAIAH KOTA, Ph.D** Rythu Kosam Advisor (614) 499-7733	**ANIL YALAMANCHILI** Rythu Kosam Advisor (216) 256-3821

VENKAT KOSARAJU Rythu Kosam Co-Chair (614) 535-7129	**PRASAD KOLLI** Rythu Kosam Co-Chair (402) 807-6162	**VEERALENIN THULLURI** Rythu Kosam Co-Chair (708) 528-9446
PREM KONDREDDI Rythu Kosam Co-Chair (201) 286-7760	**SRINIVAS CHOWDARY YALAMANCHI** Rythu Kosam Co-Chair (302) 753-4886	**SUDHAKAR BODDU** Rythu Kosam Co-Chair (770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రైతుకోసం తానా

TARPAULINS

SCAN FOR DONATION

PER EACH TARPAULIN: $25

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

Donate: https://tana.org/donation/tana/80

RAJA KASUKURTHI
TANA Secretary
Project Coordinator

RAMANA ANNE
Rythu Kosam Chair
(704) 245-3891

Dr. JANAIAH KOTA, Ph.D
Rythu Kosam Advisor
(614) 499-7733

ANIL YALAMANCHILI
Rythu Kosam Advisor
(216) 256-3821

VENKAT KOSARAJU
Rythu Kosam Co-Chair
(614) 535-7129

PRASAD KOLLI
Rythu Kosam Co-Chair
(402) 807-6162

VEERALENIN THULLURI
Rythu Kosam Co-Chair
(708) 528-9446

PREM KONDREDDI
Rythu Kosam Co-Chair
(201) 286-7760

SRINIVAS CHOWDARY YALAMANCHI
Rythu Kosam Co-Chair
(302) 753-4886

SUDHAKAR BODDU
Rythu Kosam Co-Chair
(770) 330-0827

Brilliant Springs

Skills today

Confidence tomorrow

Learning at Brilliant Springs is interactive, engaging, and practical.

Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes

Big results!

Contact us today

info@brilliantsprings.com

www.brilliantsprings.com

పిల్లలకు స్కూల్ బ్యాగ్ కిట్ పంపిణీ చేసిన తానా

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ చాప్టర్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగ్, ఇతర వస్తువులను పంపిణీ చేసింది. ఇందులో భాగంగా హ్యారీస్‌బర్గ్‌లోని డౌనీ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, ఇతర వస్తువులను పంపిణీ చేశారు. కొత్త అకడమిక్ ఇయర్‌ను అత్యంత ఉత్సాహంగా, ధైర్యంగా ప్రారంభించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్థానికంగా వుండే కమ్యూనిటీకి తమ వంతు సహాయ సహకారాల కింద తానా ప్రతి యేటా 'గివింగ్ బ్యాక్ టు ది కమ్యూనిటీ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తోంది. అందులో భాగంగానే ఈసారి కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

తానా ఈవీపీ శ్రీనివాస్ లావు, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా మిడ్ అట్లాంటిక్ రీజినల్ రెప్రజెంటేటివ్ ఫణి కంతేటి కూడా దీనికి తోడ్పాటును అందించారు.

మరోవైపు ఈ కార్యక్రమానికి సహాయం చేసిన వాలెంటీర్లకు, స్పాన్సర్లకు, షిన్ టెక్ ఇంక్, బ్రైట్ రేట్ మోర్ట్ గేజ్ ఎల్ఎల్‌సీ నిర్వాహకులకు మిడ్ అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలు తెలిపింది.

తానా-లీడ్ ద పాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా ఆశ్రయ కేంద్రాలకు విరాళం

కష్టకాలంలో ఉన్న మహిళలు, నిరాశ్రయ కుటుంబాలకు అండగా నిలిచేందుకు డాక్టర్ ఉమా కటికి (ఆరమండ్ల) ఆధ్వర్యంలో సమగ్ర సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ ఉమా సారథ్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), Lead The Path Foundation సంయుక్తంగా వరుసగా మూడో ఏడాది కూడా ఈ మానవీయ కార్యక్రమాన్ని చేపట్టాయి. సెప్టెంబర్ 26, 2026న ఇల్లినాయిస్‌లోని రెండు ప్రముఖ మహిళా ఆశ్రయ కేంద్రాలకు అవసరమైన నిత్యావసర సామాగ్రితో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆశ్రయ కేంద్రాల నిర్వాహకులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత (హైజీన్) ఉత్పత్తులు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. బాధితులకు ఆర్థిక భరోసాతోపాటు మానసిక ధైర్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు.

క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న వేళ మనం అందించే చిన్న సాయం కూడా బాధితుల జీవితాల్లో ఆశను చిగురింపజేస్తుందని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, గౌరవాన్ని పెంపొందిస్తుందనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తున్నామని డా. ఉమా, తానా ప్రతినిధులు పేర్కొన్నారు.

వరుసగా మూడో సంవత్సరం కూడా ఎంతో బాధ్యతాయుతంగా ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన డా. ఉమాకు పలువురు ప్రముఖులు,

సమాజ శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. విరాళాల సమీకరణ నుండి వస్తువుల పంపిణీ వరకు ప్రతి అంశంలోనూ ఆమె చూపిన సమన్వయ ప్రతిభను ప్రశంసించారు.

ఈ సందర్భంగా డా. ఉమా కటికి (ఆరమండ్ల) మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ విజయవంతానికి సహ కరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విశేష కృషి చేసిన చిట్టిబాబు బెల్లంకొండ, లక్ష్మి బి., భాస్కర్ రెడ్డి, కీర్తి, సుహాసిని ఆర్., రామ్మోహన్ రావు రెబ్బ, సత్యశ్రీ, శ్రీనివాస్, శ్రుతి జి.లకు డా. ఉమా కృతజ్ఞతలు తెలియజేశారు.

దాతలు, స్వచ్ఛంద కార్యకర్తలు, మిత్రుల మద్దతు వల్లే ఇది సాధ్యమైందని, భవిష్యత్తులోనూ బాధితులకు అండగా నిలిచే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని డా. ఉమా స్పష్టం

చేశారు. సమాజంలో అవసరంలో ఉన్నవారికి చేయూత నందించడమే పరమావధిగా నిర్వహించిన ఈ కార్య క్రమం మానవతా విలువలకు ఆదర్శంగా నిలిచింది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు.. మన పిల్లల కోసం...
దేశ భాషలందు - తెలుగు లెస్స...
మన తెలుగు మన పిల్లల కోసం
2026-27 సంవత్సరానికి
అడ్మిషన్లు జరుగుచున్నవి.
తెలుగు పలుకు Level 1
తెలుగు అడుగు Level 2
తెలుగు పరుగు Level 3
తెలుగు వెలుగు Level 4
paatasala@tana.org
For Registrations please use the link below
https://paatasala.tana.org/registration
NAREN KODALI President
SRINIVAS LAVU EVP
BHANU MAGULURI PAATASALA - CHAIR
PRASAD MANGINA +1-408-499-6530
RAO YALAMANCHILI +1 (203) 815-7627
RAJANI MARAM +1 (301) 537-5001
SRINIVASULU PANUGANTI +1 (732) 925-9341
SUNEEL DEVARAPALLI +1 404-536-1183
K. SEKHAR CHANDRA +91 9030549211

అట్లాంటాలో తానా కళాశాల
థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తిరుపతికి చెందిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్‌పిఎంవివి) భాగస్వామ్యంతో, తానా పాఠశాల కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతం మరియు వీణ వంటి లలితకళల్లో వివిధ స్థాయిలలో డిప్లొమా కోర్సులను అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎస్‌పిఎంవివి అందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, తానా కళాశాల బృందం అమెరికా మరియు కెనడాలలోని వివిధ కేంద్రాలలో ఏటా థియరీ, ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం, తానా కళాశాల కార్యక్రమానికి మద్దతునిస్తున్న అతిపెద్ద కేంద్రాలలో ఒకటైన అట్లాంటా, తన వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించి, ఈ కార్యక్రమం మరింత ప్రగతి సాధించడంలో మరో ముఖ్యాంశంగా నిలిచింది.

అట్లాంటా ప్రాంతం నుండి వివిధ కోర్సులు, స్థాయిలకు చెందిన మొత్తం 24 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు నేరుగా హాజరయ్యారు. హాల్ టిక్కెట్ల జారీ నుండి పరీక్షల నిర్వహణ వరకు ప్రక్రియ అంతా ఎంతో క్రమబద్ధంగా, సులభంగా జరగడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా, తానా కళాశాల కింద 40 మందికి పైగా విద్యార్థులకు సంగీతం నేర్పిస్తున్న ప్రముఖ కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్రీవల్లి శ్రీధర్ గారిని అట్లాంటా తానా బృందం ఘనంగా సత్కరించింది. చిన్న వయస్సులోనే పిల్లల్లోని ప్రతిభను వెలికితీస్తూ, శాస్త్రీయ కళలను ప్రోత్సహిస్తున్నందుకుగాను ఆమె సేవలను కొనియాడారు. అలాగే, తమ విద్యార్థులను తానా కళాశాలలో చురుగ్గా భాగస్వాములను

ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
స్వాగతం సుస్వాగతం
తానా కళాశాల
TANA KALASALA
INDIAN DANCE AND MUSIC COURSES
"Structured Learning to Enrich Your Inner Creativity and Passion for Dance & Music"
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

చేస్తున్న శ్రీమతి నీలిమ గడ్డమనుగును, శ్రీమతి పుష్యమి గొట్టిపాటి సేవలను కూడా ఈ సందర్భంగా బృందం గుర్తించి అభినందించింది. పరీక్షలు విజయవంతంగా పూర్తి కావడానికి సహాయపడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు తానా కళాశాల నిర్వహణ కమిటీ సభ్యులందరికీ అట్లాంటా బృందం కృతజ్ఞతలు తెలిపింది. రాబోయే సంవత్సరాల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచడానికి కృషి చేస్తామని స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రాన్ని, అవసరమైన సౌకర్యాలను విద్యార్థులకు ఉచితంగా అందించిన మేధా ఎడ్యు, మరియు మోహిని ముత్యాలగారికి తానా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మేధా ఎడ్యు సంస్థ గత కొన్నేళ్లుగా తానా కళాశాలకు పరీక్షా కేంద్రంగా సహకరిస్తోంది, వారి ఈ భాగస్వామ్యాన్ని తానా నాయకత్వం ఎంతగానో ప్రశంసించింది.

తానా కళాశాల చైర్ మాలతి నాగభైరవ, కళాశాల బృందం సభ్యులు స్వరూప్ మాచికంటి, గౌరి కరుమంచి, ఈవీపీ శ్రీనివాస్ లావు, మాజీ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఆర్‌వీపీ శేఖర్ కొల్లు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, విమెన్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ సోహిణి అయినాల, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, చైతన్య కొర్రపాటి, శ్రీనివాస్ ఉప్పు, మురళి బొడ్డు మొదలైన వారికి అధ్యాపకులను, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు మరియు సముదాయ నాయకుల ఉమ్మడి కృషి ద్వారా, ఉత్తర అమెరికాలోని భావితరాలకు భారతదేశపు గొప్ప శాస్త్రీయ కళల సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రోత్సహించడం మరియు అందించడం అనే లక్ష్యంతో తానా కళాశాల ముందుకు సాగుతోంది. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రామాయణం

నైతికవిలువల తరగతులు

(ఇతిహాసాలలోని కధామృతం)

Classes on Ethical Values from Ramayana for all age groups

Batches starting on Wed, Thu, Sat & Sun

Registration link : https://events.tana.org/event/viswa-gurukulam-2026

Dr. NAREN KODALI
President

SRINIVAS LAVU
EVP

More info:

RAJANI MARAM
viswagurukulam@tana.org

ఆస్టిన్ పాఠశాల అద్భుతమైన పునఃప్రారంభం

ఆస్టిన్ పాఠశాల, విశ్వగురుకులం 2026-27 విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి తెలుగు కుటుంబాల నుంచి అపూర్వ స్పందన లభించింది.

ఈ సంవత్సరం ఆస్టిన్ తెలుగు కుటుంబాలు చూపించిన అపూర్వ స్పందన ప్రత్యేకంగా నిలిచింది. పాఠశాల స్వచ్ఛంద సేవకులు ఆస్టిన్ ప్రాంతంలోని తెలుగు కుటుంబాలను వ్యక్తిగతంగా సంప్రదించి, పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రోత్సహించారు. దేశవ్యాప్తంగా అత్యధిక పాఠశాల నమోదులను సాధించిన నగరంగా ఆస్టిన్ నిలిచింది.

శ్వేత వెలగలేటి, రాజేష్ గంగబత్తిన, శ్రీదేవి కోట, రామ్‌శ్యామ్ భమిడిపాటి, వల్లీ భమిడిపాటి, కీర్తి సుష్మిత బుద్ధ, అనూష చిట్టూరి, వాసవి భవాన్సిమి ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. వంశీ భరద్వాజ్, అర్జున్ కూర, శ్రీనివాస్ బత్తుల, మణి చెన్నుభట్ల స్వచ్ఛంద సేవకులుగా విశ్వగురుకులం కార్యక్రమాల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

సహ అధ్యక్షురాలు రజని మారం ఆస్టిన్ పరిసర ప్రాంతంలో కార్యక్రమాల విస్తరణకు నాయకత్వం వహిస్తూ, తెలుగు కుటుంబాలను వ్యక్తిగతంగా కలుసుకుని మాతృభాష ప్రాధాన్యతను, మన భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యతను వివరించడంతో పాటు, కార్యక్రమాల నిర్వహణ, సమన్వయంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్నరు.

విశ్వగురుకులం కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న రామ్ మారం, తరగతుల పునఃప్రారంభ వేడుకలో పాల్గొని, తల్లిదండ్రులకు పాఠశాల, గురుకుల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనమని, వాటి ప్రయోజనాలు మరింతమందికి చేరేలా సహకరించాలని కోరారు.

తానా అధ్యక్షులు నరేంద్ర కొడాలి, డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి మరియు తానా కార్యవర్గం ఈ కార్యక్రమాల విజయానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ, మన తెలుగు భాష, భారతీయ సంస్కృతులను ఉత్తర అమెరికా వ్యాప్తంగా భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నారు.

ఇది మాతృభాషపై తెలుగు కుటుంబాల ప్రేమకు, సమిష్టి కృషికి ప్రతీక. మన భాషను నేర్పుదాం... మన సంస్కృతిని కాపాడుదాం... మన వారసత్వాన్ని భావితరాలకు అందిద్దాం.

ఛార్లెట్‌లో తానా 5కె రన్‌కు భారీ స్పందన

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో తానా టీమ్ స్క్వేర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. దాదాపు 400మందికి పైగా పిల్లలు, పెద్దలు అందరూ హాజరై విజయవంతం చేశారు. సెప్టెంబర్ 20, ఆదివారం ఉదయం ఫ్రాంక్ లిస్కే పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తానా నాయకులు పలువురు హాజరయ్యారు. వచ్చినవారికి రుచికరమైన దక్షిణ భారత అల్పాహారం అందించారు. ఉచిత టీ షర్టులు, విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. తానా టీమ్ స్క్వేర్ నిధుల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, జాయింట్ ట్రెజరర్ రాజేష్ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, సౌత్ ఈస్ట్ ప్రాంతీయ ప్రతినిధి శేఖర్ కొల్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ, తానా టీమ్ స్క్వేర్ నిధుల సేకరణలో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని, ఇదే విధంగా ఇతర నగరాల్లో కూడా నిర్వహిస్తామన్నారు. తానా టీమ్‌స్క్వేర్ ద్వారా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమానికి యాంకర్‌గా సౌమ్యశ్రీ తలంకి వ్యవహరించారు. జుంబా ఇన్‌స్ట్రక్టర్ మౌనిక కావలి కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మార్గ దర్శకులుగా మారథాన్ రన్నర్, తానా కమ్యూనిటీ సర్వీస్ అవార్డు గ్రహీత అయిన నవీన్ అప్పలనేని వ్యవహరించారు. ఆయన అంకితభావం, నాయకత్వం అందరికీ మార్గదర్శనంగా నిలిచింది.

తానా ఛార్లెట్ నాయకులు తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి (నాని) వడ్లమూడి, స్పెషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, హెల్త్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ మాధురి ఏలూరి, ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, పట్టాభి కంఠంనేని తదితరులు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. రన్ తర్వాత జరిగిన సమావేశంలో తానా నాయకులు మాట్లాడుతూ తానా టీమ్ స్క్వేర్ ద్వారా తానా చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, వాలంటీర్లకు, స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలిపారు.

తానా 5కె రన్‌కు జాతీయస్థాయి స్పాన్సర్‌గా Xpat వ్యవహరిస్తున్నది.

115
191
57
224

225
191

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
5K
WALK / RUN CHARLOTTE

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA MID ATLANTIC'S

90's Ladies Night

JAMMING

A NIGHT TO REMEMBER!

MID ATLANTIC 50TH EVENT

Since 2025 July

- LIVE BAND
- DANCE
- 90's HITS

Nov. 21, 2026
Saturday

Save The Date

Location :
Griffith Hall, 1325 Pottstown Pike,
Glenmoore, PA 19343

DEEPTHI KOKA
TANA Mid-Atlantic Women's Coordinator

PHANI KANTHETI
TANA Mid-Atlantic RR

క్లీవ్‌లాండ్‌లో తానా టీమ్ స్క్వేర్ 5కె రన్/వాక్

తానా క్లీవ్‌ల్యాండ్ నాయకత్వ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన టీమ్ స్క్వేర్ 5కె రన్/వాక్ కార్యక్రమం ఆరోరాలోని సన్నీలేక్ పార్క్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. క్లీవ్‌ల్యాండ్ ప్రాంతానికి చెందిన తెలుగు కుటుంబాలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తానా క్లీవ్‌ల్యాండ్ నాయకత్వ బృందం పంగులూరి రామారావు నాయకత్వంలో కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించింది. ఆరోగ్యం, సేవాభావం, సామాజిక ఐక్యతను ప్రోత్సహించే ఉద్దేశంతో జరిగిన ఈ కార్యక్రమం ఉదయం యోగా కార్యక్రమంతో ప్రారంభమై, అనంతరం 5కె రన్/వాక్ మరియు చిన్నారుల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలతో కొనసాగింది. పిల్లల కోసం ముఖ చిత్రలేఖనం, ఇతర వినోద కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమానికి తానా రీజినల్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ చందనం మరియు తానా ఓహాయో వ్యాలీ టీమ్ స్క్వేర్ చైర్ వేణు తలశిల వ్యక్తిగతంగా హాజరై నిర్వాహకులను, వాలంటీర్లను మరియు పాల్గొన్న వారిని అభినందించారు. వారి హాజరు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో క్లీవ్‌ల్యాండ్ నాయకత్వ బృందానికి చెందిన లక్ష్మి యార్లగడ్డ, సుహాసిని అడ్డగడ, దుర్గాప్రసాద్ చెట్టిభక్తుని, నరేష్ బొడ్డు, సతీష్ దంతులూరి మరియు ప్రియాంక యడ్లపల్లి కీలకపాత్ర పోషించారు.

రిజిస్ట్రేషన్, రన్ మార్గం నిర్వహణ, వేదిక, ధ్వని ఏర్పాట్లు, యోగా కార్యక్రమ సమన్వయం, పిల్లల కార్యక్రమాలు, ఆహార ఏర్పాట్లు, అతిథుల స్వాగతం, ఫోటోగ్రఫీ, ప్రాంగణ ఏర్పాట్లు మరియు కార్యక్రమం అనంతర శుభ్రపరిచే పనుల వరకు అనేక బాధ్యతలను నాయకత్వ బృందం, వాలంటీర్లు సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహేష్ అడ్డగడ, రాధ తాళ్లూరి, యువరాజ్ పంగులూరి, తాజుల్ షేక్, రామారావు అప్పన, సరిత చిన్నం, రాజా అబ్బెన్నగారి, అభయ్ గైక్వాడ్, ఆర్.కే. వెలగా, రాజ్ తీగల, సంగీత తీగల, సంతోష్ కేసిరెడ్డి, సతీష్ కడియాల, శ్రీకాంత్ రెడ్డి, రమణ ఈర్ల, అంజలి

పంగులూరి, చెష్విక్ అడ్డగడ, శంకర్ తదితర వాలంటీర్లు విశేషంగా సేవలందించారు. ఉదయం నుంచే కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాట్లు చేయడం నుంచి కార్యక్రమం ముగిసే వరకు వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమ విజయానికి ప్రధాన బలంగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి మద్దతు అందించిన జాతీయ ప్రాయోజక సంస్థ ఎక్స్‌పాట్ మనీ, అలాగే ఆస్పెన్ డెంటల్ మరియు రాజ్‌ఎగ్జిమ్ గ్లోబల్ సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యార్లగడ్డ కుటుంబం, వెలగా కుటుంబం, పంగులూరి కుటుంబం మరియు వెదరవెట్ల కుటుంబం కుటుంబ ప్రాయోజకులుగా అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

అదేవిధంగా ఈ కార్యక్రమానికి భాగస్వామ్య సంస్థలుగా నీయోటా, సప్తస్వర అకాడమీ, శ్రీ మయూరి డాన్స్ అకాడమీ, నర్తనం డాన్స్ అకాడమీ, సాన్స్ డాన్స్ వైబ్స్ మరియు మిరాకిల్ మైండ్ సహకరించాయి. ఈ సంస్థల భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత విస్తృతమైన సామాజిక మద్దతును అందించింది.

5కే రన్/వాక్‌లో చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు కలిసి రన్/వాక్‌లో పాల్గొనడం, యువత ముందుండి

పరుగెత్తడం, వాలంటీర్లు ప్రతి దశలో సహకరించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకువచ్చాయి. సన్నీ లేక్ పార్క్ అంతటా ఉత్సాహం, స్నేహభావం మరియు సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపించింది.

టీమ్ స్క్వేర్ సేవా కార్యక్రమాలకు మద్దతుగా నిర్వహించిన ఈ 5కే రన్/వాక్ ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సమాజ సేవ పట్ల అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన స్పాన్సర్లు, కుటుంబ ప్రాయోజకులు, భాగస్వామ్య సంస్థలు, వాలంటీర్లు, నాయకత్వ బృంద సభ్యులు, పాల్గొన్న కుటుంబాలు మరియు కమ్యూనిటీ సభ్యులందరికీ పంగులూరి రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం, సమయపాలన మరియు సేవాభావం వల్ల ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని ఆయన పేర్కొన్నారు. ❋

United
Real Estate

908-727-0902
484-367-7727
ShantaRealtor@gmail.com
www.Serenity-Realty.com

Shanta Aitha
REALTOR®
SRES MLS

150 Allendale Rd.
King of Prussia, PA 19406
Each Office Independently Owned and Operated

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA · Our Youth are Our Heritage · Est: 1977 · www.tana.org

TANA Mid Atlantic

FOOD DRIVE

2026 KICKOFF MECHANICSBURG, PA

Location:
600 Bent Creek Blvd
Mechanicsburg,
PA 17050

Date: October 24, 2026
Time: 11:00 AM EST

New HOPE Ministries
Sharing Christ's love by meeting human needs

MOST NEEDED ITEMS

- Peanut Butter
- Canned Beans
- Canned Soups & Stews
- Canned Fruits
- Canned Meats (Tuna, Chicken etc.)
- Canned Vegetables
- Macaroni & Cheese
- Spaghetti Sauce
- Pasta
- Rice
- Paper Products (Toilet Paper, etc.)
- Personal Care Items (Shampoo, Soap, Detergent, Toothpaste, Feminine hygiene items, etc.)
- Cleaning supplies

PLEASE NO GLASS OR EXPIRED ITEMS!

SCAN FOR DONATIONS

https://tinyurl.com/32fp2r44

DHEERAJ YALAMANCHI – Youth Food Drive Chair | **SOHAN SINGU** – Youth Food Drive Chair | **KHRISHITHA NANDAMURI** – Youth Food Drive Chair | **PHANI KANTHETI** – Mid-Atlantic RVP | **VENKAT SINGU** – TANA Benefits Coordinator | **SATISH CHUNDRUU**

Youth Volunteers

VEDSAI ABBURI | ASHITA CHOWDARY KOTA | JESSE GUNDALA | SANJANA CHOWDARY MUPPA | SANJANA KOTA
* AADYA PAIDI | LASYA BOMMINENI | SRIYA NIMMAGADDA | SUJAL RAMACHANDRUNI

Dr. NAREN KODALI (TANA President) | **SRINIVAS LAVU** (TANA EVP) | **RAVI POTLURI** (TANA Board of Director) | **SAI BOLLINENI** Community Service Coordinator

IRENTURENT
RENTING MADE SIMPLE
LIVING MADE BEAUTIFUL

Prasad Kunarapu
Licensed PA Realtor®
941 N Providence Rd
Media, PA 19063 (HQ)
Cell: 484.865.0741
Email: prasadkrealtor@gmail.com
Web: www.teslarealtygroup.com
TESLA REALTY GROUP

CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077

OAKSTON

సెయింట్ లూయిస్‌లో ఘనంగా తానా టీమ్ స్క్వేర్ 5కె రన్/వాక్

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో తానా టీమ్ స్క్వేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె వాక్/రన్ కార్యక్రమం ఘనవిజయం సాధించింది. సామాజిక సేవే లక్ష్యంగా, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య కరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది తెలుగు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ ట్రస్టీ రాజా సూరపనేని, రీజినల్ కోఆర్డినేటర్ రవి పొట్ల, మహిళా కోఆర్డినేటర్ పల్లవి సూరపనేని, NRITDP గ్లోబల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచు వేణుగోపాల్ రెడ్డి, NRITDP సెయింట్ లూయిస్ ప్రెసిడెంట్ కిషోర్ యార్లగడ్డ, APNRT కోఆర్డినేటర్ కిషోర్ యఱ్రపోతిన తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అలాగే సెయింట్ లూయిస్ TDP నాయకులు, తెలుగు కమ్యూనిటీ సభ్యులు వంశీ పాతూరి, వీర, సుధాకర్, నాగకుమార్ బెల్లంకొండ, వెంకట్ గౌని, రాకేష్ మద్దినేని, ప్రదీప్ నంద్యాల, సుధాకర్ నఱ్రా, దామోదర్ పాతూరి, వెంకట్ ఉపమాక తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పెద్దలు, యువత, చిన్నారులు అనే తేడా లేకుండా సుమారు 200 మంది పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తూ, సామాజిక బాధ్యతను చాటుతూ టీమ్ స్క్వేర్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగు సమాజం నుంచి విశేష స్పందన లభించింది.

తెలుగు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతోపాటు, ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగ స్వాములను చేయడం వంటి గొప్ప లక్ష్యాలతో నిర్వ హించిన ఈ 5కె వాక్/రన్ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

తెలుగు ప్రజల ఐక్యతకు, ఆరోగ్యంపై శ్రద్ధకు, సామాజిక సేవ పట్ల నిబద్ధతకు తానా టీమ్ స్క్వేర్ 5కె వాక్/రన్ కార్యక్రమం ఒక చక్కని నిదర్శనంగా నిలిచింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తానా టీమ్ స్క్వేర్ నిర్వాహకులకు, వాలంటీర్లకు, సహకరించిన నాయకులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు!

SOUTH CENTRAL REGION – SAINT LOUIS
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

ఫిలడెల్ఫియాలో ఘనంగా మహిళల క్రికెట్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో వరుసగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 19వ తేదీన ఆల్బర్ట్ సి మిల్లర్ పార్క్ వేదికగా నిర్వహించిన మొట్టమొదటి తానా మిడ్–అట్లాంటిక్ మహిళల క్రికెట్ టోర్నమెంట్‌కు అపూర్వ స్పందన వచ్చింది.



వివిధ టీములు ఈ టోర్నమెంటులో పాల్గొని క్రీడాస్ఫూర్తిని, ప్రతిభను చాటాయి. మ్యాచ్‌లను సజావుగా, నిష్పక్షికంగా నిర్వహించిన అంపైర్లు సురేష్ యలమంచి, వెంకటేష్ జాగర్లమూడి, శ్రీధర్ సాదినేని, చలం పావులూరి, ప్రసాద్ క్రొత్తపల్లి, వినీత్ తుమ్మల మరియు స్వర్జీత్‌లకి మిడ్ అట్లాంటిక్ తానా టీమ్ అభినందనలు తెలియజేసింది.

ఈవెంట్‌ను తొలి నుంచి ముందుండి నడిపిస్తూ, పూర్తిస్థాయి సమన్వయాన్ని, మద్దతును అందించిన మహిళా కోఆర్డినేటర్ దీప్తి కోక సేవలను నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు. తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, సతీష్ తుమ్మల టోర్నమెంటులో పాల్గొని క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు.

రోజంతా సేవలు అందించిన బృంద సభ్యులు సురేష్ యలమంచి, సునీల్ కోగంటి, చలం పావులూరి, రంజిత్ మామిడి, ప్రసాద్ క్రొత్తపల్లి, కృష్ణ నందమూరి, గోపి వాగ్వాల, శ్రీధర్ సాదినేని, కట్టా చైతన్య మరియు క్రిషిత నందమూరిలను ఆయన అభినందించారు.

విజేతలు

ఛాంపియన్స్	పవర్ బ్లేజెస్
రన్నరప్	టైటాన్స్
ప్లేయర్ ఆఫ్ ది సిరీస్	ఐశ్వర్య లచగరి
బెస్ట్ బ్యాటర్	నిత్య కేశవ
బెస్ట్ బౌలర్	ప్రియాంక రామిశెట
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్	అజంతా తాడూరి
బెస్ట్ వాలంటీర్ ఆఫ్ ది డే	క్రిషిత నందమూరి

ఈ టోర్నమెంట్‌కు ఉదారంగా స్పాన్సర్ షిప్ అందించిన రామకృష్ణ తాడిశెట్టికి ధన్యవాదాలు తెలిపారు.

తొలి మహిళల క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ, తానా అధ్యక్షులు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ చావ అభినందించారు. ❁

చెస్ క్రీడాకారులకు తానా మిడ్ అట్లాంటిక్ శిక్షణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. క్రీడాకార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ వివిధ పోటీలను ఇతర కార్యక్రమాలను తానా మిడ్ అట్లాంటిక్ ఏర్పాటు చేస్తోంది. తాజాగా ఎలైట్ బ్రెయిన్స్ చెస్ కోచింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. నాలుగు వారాలపాటు జరిగే ఈ శిక్షణ కోర్సును సెప్టెంబర్ 26న ప్రారంభించారు. అక్టోబర్ 17 వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నది. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి 11 వరకు ఈ శిక్షణ ఉంటుంది.

అద్భుతమైన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతోపాటు, కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న వ్యోమ్ క్రొత్తపల్లిని తానా నాయకులు అభినందించారు. కరికులం రూపకల్పనలో మరియు కోఆర్డినేషన్‌లో రోహన్ గుండూరు కీలకపాత్ర పోషిస్తున్నారు. బిగినర్ లెవెల్ కోచింగ్‌కు మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్న ప్రణవ్ కంతేటిని తానా

నాయకులు అభినందించారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమానికి మెంటార్‌గా వ్యవహరిస్తున్న జోషువా ఆండర్సన్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ప్రోత్సాహకరమైన సందేశాన్నిందించి, విద్యార్థులందరిలో

ఉత్సాహాన్ని నింపిన తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, ఈ కార్యక్రమంలో భాగస్వాములై, సెషన్‌కు తమ మద్దతు తెలిపిన తానా మిడ్–అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, రంజిత్ మామిడి, ప్రసాద్ క్రొత్తపల్లిని తానా ఉన్నత నాయకత్వం అభినందించింది.

— COLLEGE ADMISSIONS COUNSELING

Insider Knowledge.
Exceptional Results.

An experienced educational consultant and former US diplomat and visa officer, Todd Pierce has a record of helping clients find and get into the schools where they belong. He has visited over 60 universities in North America, Asia, and Europe and worked with students applying for undergraduate study, graduate/professional school, and various fellowships.

Head to my website to schedule a complimentary 20-minute consultation.

Admissions Counseling | Financial Aid | Essay Coaching | Career Advice

Todd Pierce

• Former U.S. Visa Officer • Immigration Rules Expert • US · Canada · International • Stanford BA · Yale MA

PIERCE ADMISSIONS

pierceadmissions.com

ఛార్లెట్‌లో విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ విభాగం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, మరోవైపు కమ్యూనిటీకి ఎన్నో విషయాల్లో జాగ్రత్తలను తెలియజేస్తూ, చైతన్యపరిచే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా అక్టోబర్ 4వ తేదీన నిర్వహించిన 'విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్' విజయవంతంగా ముగిసింది. అనిశ్చిత పరిస్థితులలో కుటుంబాలకు ఆర్థిక, చట్ట పరమైన భద్రతను కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రోస్పర్ రైట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వారితో కలిసి తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఫైనాన్షియల్, బిజినెస్ విషయాల్లో మంచి అవగాహన ఉన్న జ్యోత్స్న గంట ఈ కార్యక్రమం ద్వారా విల్ అండ్ ట్రస్ట్‌కు సంబంధించిన విషయాల్లో పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో 120 మందికి పైగా పాల్గొని తమ సందేహాలను, ఇతర విషయాలను నివృత్తి చేసుకున్నారు. తమ వీలునామాలు సిద్ధం చేసుకోవడానికి, ముఖ్యమైన కుటుంబ పత్రాలను పూర్తి చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడింది.

ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడం పట్ల ఛార్లెట్ తానా నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఛార్లెట్‌తోపాటు, చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనేక కుటుంబాలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయి. ప్రతి ఒక్కరూ తమ పత్రాలను పూర్తి చేయడానికి సాయంత్రం వరకు వేచి ఉన్నారు. ఇది ఎప్పటినుంచో వాయిదా పడుతున్న ఈ పనిని ఎట్టకేలకు పూర్తిచేయాలనే వారి పట్టుదలను తెలియజేసింది. ప్రజల నుండి వచ్చిన స్పందనతో, ప్రతి ఒక్కరూ తమ పత్రాలను పూర్తి చేసుకునేలా ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 7:30 గంటల వరకు నిర్వాహకులు పొడిగించారు.

ఈ కార్యక్రమంలో పలు కుటుంబాలకు నోటరీ సేవలను అందించిన సతీష్ జాస్తి మరియు కోటయ్య పచ్చల గారికి, రోజంతా ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచి సహాయం చేసిన ప్రసాద్ చిగురుపాటిగారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. రేపటి మన కుటుంబాల భవిష్యత్తు మరియు భద్రత కోసం నేడు వేసే చిన్న అడుగు ఎంతో అర్థవంతమైన మార్పును తెస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సేవాభావంతో కమ్యూనిటీ అంతా ఒకటై ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

తానా ఛార్లెట్ నాయకులు , తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, హెల్త్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ మాధురి ఏలూరి, అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి (నాని) వడ్లమూడి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతమయ్యేలా చూశారు. ❋

ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
స్వాగతం - సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA INC
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ సంగమ్, తానా ఆధ్వర్యంలో ఉత్సాహంగా 'ఫాల్ కుక్ అవుట్'

గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ సంగమ్ (GWTCS), తానా సంయుక్తంగా ఫాల్ కుక్ అవుట్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందులో సభ్యులందరూ అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కుక్ అవుట్ కార్యక్రమం ఐవీఏ లో జరిగింది. అక్టోబర్ 4 వ తేదీన జరిగిన ఈ కుక్ అవుట్ కార్యక్రమానికి దాదాపు 400 మంది తెలుగు సమాజం ప్రజలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారంతా ఆటలు కూడా ఆడారు. అందరూ ఒకచోట చేరి, సరదా కబుర్లు కూడా చెప్పుకున్నారు. దీంతో వారికున్న ఒత్తిళ్లు దూరమై, హాయిగా, ఆనందంగా ఒకచోట గడిపారు. సరిగ్గా ఇదే సమయంలో వర్షం కూడా కురిసింది. ఆ తర్వాత ఎండ కూడా వచ్చింది. అయినా సరే... వాటిని లెక్క చేయకుండా అందరూ అత్యంత ఆనందోత్సాహాల మధ్య వంటలు వండారు, ఆటలు ఆడారు. వేడుకను ఆస్వాదించారు. చివరికి భోజనం చేసిన తర్వాత, తమతో పాటు కొత్త జ్ఞాపకాలను తీసుకెళ్లారు.

ఇలా అందరూ ఒకచోట చేరడం, వంటలు చేసుకోవడం, ఆటలు ఆడుకోవడం, కొత్త వారిని పరిచయం చేసుకోవడం, స్నేహితులతో కలవడం ద్వారా మధురానుభూతులను తాము సంపాదించుకున్నామని ఇందులో పాల్గొన్నవారు హర్షం వ్యక్తం చేశారు. అందరి నివాసాలు చాలా దూరం దూరంలో వున్నారి ఈ కార్యక్రమం ద్వారా తామంతా మరింత దగ్గరయ్యామని, అందరమూ ఒకటే అన్న భావనలో తమలో వచ్చేసిందన్నారు. అందరూ కలవడం ద్వారా ఇదో అందమైన వేడుకగా తయారైంది.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ సంగమ్, తానా ధన్యవాదాలు తెలిపింది. మీ భాగస్వామ్యం, ఉత్సాహం, మరియు సమాజ స్ఫూర్తి వంటివే ఇలాంటి కార్యక్రమాలను నిజంగా చిరస్మరణీయంగా చేశాయని పేర్కొంది. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA mid Atlantic

INTERNATIONAL MEN'S DAY

(THE FUTURE IS EVERYONE)

isha



A Special Yoga & Meditation Session for all

STRENGTH • HEALTH • INNER BALANCE

- * Yoga Namaskar
- * Nadi Shuddhi
- * Miracle of Mind Meditation

Date : 11/15/2026

Time : 9:30 AM to 12:00 PM

Location : 399 Arcola Rd, Collegeville, PA 19426

ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం

Scan for Registration

https://tinyurl.com/2e55synf

PHANI KANTHETI
(Mid Atlantic Regional Representative)
(610) 620 - 4135

SREEDEVI SAVESOIL

GAJENDRA BABU

Dr. NAREN KODALI
(TANA President)

SRINIVAS LAVU
(TANA EVP)

RAVI POTLURI
(TANA Board of Director)

VENKAT SINGU
(TANA Benefits Coordinator)

Prasad Kunarapu
Licensed PA Realtor®
941 N Providence Rd
Media, PA 19063 (HQ)
Email: prasadkrealtor@gmail.com
Web: www.teslarealtygroup.com
TESLA REALTY GROUP

CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077

OAKSTON

ఇమ్మిగ్రేషన్ 360^0 అవగాహన సదస్సు గ్రాండ్ సక్సెస్

అమెరికాలో ప్రస్తుతం ఇమ్మిగ్రేషన్ కఠిన నిబం ధనలు అమలుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో నివసిస్తున్న తెలుగు వారికి ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) గొప్ప ముందడుగు వేసింది. 'ఇమ్మిగ్రేషన్ 360^0' (Immigration 360°) పేరుతో తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డా. ఉమా. ఆర్. కటికి (ఆరమండ్ల) ఆధ్వర్యంలో 'జూమ్ ' మాధ్యమం ద్వారా ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో తరచూ మారే నిబంధనలు, వీసా ప్రక్రియలలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి ఈ సదస్సు అమెరికాలోని తెలుగువారికి ఎంతగానో ఉపయోగపడింది. తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డా. ఉమా. ఆర్. కటికి (ఆరమండ్ల) పర్యవేక్షణలో తెలుగువారు తమతమ సమస్యలను చెప్పుకొని వాటికి పరిష్కారాలను తెలుసుకున్నారు.

కీలక అంశాలపై అవగాహన కల్పించిన ఆటార్నీ సంతోష్. ఆర్. సోమిరెడ్డిగారు

ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇమ్మిగ్రేషన్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రముఖ న్యాయవాది ముఖ్య వక్తగా ఆటార్నీ సంతోష్. ఆర్. సోమిరెడ్డి హాజరై తెలుగు వారికి అవగాహన కల్పించారు. యుఎస్ ఇమ్మిగ్రేషన్ చట్టాలు, ఉద్యోగ ఆధారిత వీసాలు (H-1B, Green Card), కుటుంబ ఆధారిత ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్, లీగల్ స్టేటస్‌కు సంబంధించిన సమస్యలు, ఇటీవలి కాలంలో వచ్చిన కీలక మార్పులు.. తాజా పరిణామాలపై ఆయన సవివరంగా వివరించారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ విధానాలు, వీసా నిబంధనలు, ఉద్యోగ అనుమతులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అమెరికా ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించిన సంక్లిష్టమైన నిబంధనలు, వీసా ప్రక్రియలు, సాధారణంగా ఎదురయ్యే న్యాయ పరమైన అంశాలపై కమ్యూనిటీ సభ్యులకు ఆటార్నీ సంతోష్. ఆర్. సోమిరెడ్డి స్పష్టత ఇచ్చారు. పలు కీలక అంశాలను వివరించారు.

సదస్సులో H-1B, F-1 వంటి వీసా విభాగాలు, తాజా వీసా మార్పులు, ఉద్యోగ అనుమతులు (Employment Authorization), రిమోట్ వర్క్‌కు సంబంధించిన మార్గదర్శకాలు వంటి అంశాలపై ఆటార్నీ సంతోష్. ఆర్. సోమిరెడ్డి అవగాహన కల్పించారు. వాటికి పరిష్కారాలు కల్పించారు. అలాగే యూనివర్సిటీలు, అంతర్జాతీయ విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలు, ప్రయాణ సమయంలో అవసరమైన పత్రాలు, ప్రయాణ పరిమితులపై కూడా వివరాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారికి తమ వ్యక్తిగత ఇమ్మిగ్రేషన్ సందేహాలను నేరుగా అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. దీంతో వీసా, ఉద్యోగం, విద్య, ప్రయాణం వంటి అంశాలపై కమ్యూనిటీ సభ్యుల ప్రశ్నలకు ఆటార్నీ సంతోష్. ఆర్. సోమిరెడ్డి నుంచి సమాధానాలు పొందారు.

అమెరికాలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలు తరచూ మారుతున్న నేపథ్యంలో తాజా పరిణామాలపై అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పాల్గొన్న సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డా. ఉమా. ఆర్. కటికి (ఆరమండ్ల) మాట్లాడుతూ, "ఇమ్మిగ్రేషన్ అనేది ఇప్పుడు ఎంతోమంది భారతీయుల

కలలు, ఆశయాలు, వారి భవిష్యత్తును నిర్దేశించే ప్రక్రియగా మారింది. ప్రస్తుతం రోజురోజుకు మారుతున్న ఇమ్మిగ్రేషన్ నిబంధనలతో ఎంతోమంది ప్రొఫెషనల్ ఉద్యోగులు, విద్యార్థులు కన్ఫ్యూజన్‌లో పడుతున్నారు. అందుకోసమే తానా తరఫున ఇమ్మిగ్రేషన్ సమస్యలపై అవగాహన కల్పించి, అనుభవజ్ఞులైన అటార్నీ సంతోష్.ఆర్. సోమిరెడ్డిగారితో ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి చొరవ చూపాలనే ఈ సెమినార్‌ను ఏర్పాటుచేశాం. లీగల్‌గా ఇబ్బందులు ఎదురైన వారి సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పెట్టుకున్నాం," అని అన్నారు..

ఈ సందర్భంగా తానా తరఫున ఈ కార్యక్రమానికి సహకరించిన తానా పెద్దలందరికీ ఉమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాంకర్ లావణ్య గూడురు సంధానకర్తగా వ్యవహరించి ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలపై అటార్నీగారికి వివరించి సమాధానాలు రాబట్టారు.

ఈ కార్యక్రమంలోనే తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి ఇంతటి అద్భుతమైన ఇమ్మిగ్రేషన్ సెమినార్ కండక్ట్ చేసిన డా.ఉమా.ఆర్. కటికి (ఆరమండ్ల)కి, అలాగే ఈ సెమినార్‌లో పాల్గొంటున్న తన ఫ్రెండ్ అయిన ఆటార్నీ సంతోష్.ఆర్. సోమిరెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదొక గొప్ప కార్యక్రమం నిర్వహించారని ప్రశంసించారు.

ముందుగానే ప్రశ్నలు పంపించేలా 'డా.ఉమా' చొరవ

ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించి సందేహాలు, ఆందోళనలు ఉన్న కమ్యూనిటీ సభ్యులు తమ ప్రశ్నలను సదస్సుకు ముందుగానే సమర్పించే వెసులుబాటును తానా ఆధ్వర్యంలో తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డా.ఉమా.ఆర్. కటికి (ఆరమండ్ల) ముందుచూపుతో ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ ప్రశ్నావళి ఫారమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతినిధులు తమ సమస్యలు లేదా సందేహాలను ఈ ఫారమ్ ద్వారా నమోదు చేయడంతో నిపుణులు వారి సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారాలను సూచించారు. ముందుగా అందిన ప్రశ్నల ఆధారంగా అత్యంత ప్రాధాన్యత ఉన్న, ఎక్కువమందిని ప్రభావితం చేసే అంశాలను వర్గీకరించి సదస్సులో ప్రత్యేకంగా చర్చించారు. అంతేకాకుండా, హాజరైనవారు, న్యాయ వాదితో నేరుగా మాట్లాడి తమ అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. దీంతో డా. ఉమా ముందుచూపు వల్ల అమెరికాలో ఇమ్మిగ్రేషన్ సమస్యతో బాధపడుతున్న ఎంతోమంది తెలుగువారు తమ సమస్యలకు పరిష్కారా లను వెతుక్కున్నారు. దీంతో ఈ అవగాహన సదస్సు డా. ఉమా చొరవతో గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

అమెరికాలో ఉద్యోగ, విద్య, వ్యాపార నిమిత్తం ఉంటున్న వేలాదిమంది తెలుగువారికి ఇమ్మిగ్రేషన్ నియమావళి చేరువైె పెద్ద సంఖ్యలో ఈ అవగాహన సదస్సులో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ ఇమ్మిగ్రేషన్ అప్లికేషన్లు, స్టేటస్ సంబంధిత చిక్కులు, చట్టపరమైన మార్గదర్శకాలపై సరైన సమాచారం లేక ఇబ్బంది పడిన వారికి ఈ వేదిక ఒక చక్కటి పరిష్కారంగా నిలిచింది.

కమ్యూనిటీ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. డా.ఉమా.ఆర్. కటికి (ఆరమండ్ల) ఆధ్వర్యంలో ఈ 'ఇమ్మిగ్రేషన్ 360°' సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

'ఇమ్మిగ్రేషన్ 360°' అవగాహన సదస్సు గ్రాండ్ సక్సెస్ కావడానికి సహకారం అందించిన తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, యూత్ కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్ కొంపల్లి, ఓహియో వ్యాలీ రీజినల్ రిప్రెజెంటేటివ్ ప్రదీప్ చందనం, శ్రీదేవి దొంతి, యాంకర్ లావణ్య గూడురులకు తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డా.ఉమా.ఆర్. కటికి (ఆరమండ్ల) ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ❀

కథ

✻ యజ్ఞజ్యోతి

అపరిష్కృతం

ప్రేమకథలంటే నాకు చిన్నప్పటి నుంచి భలే ఇష్టం. రోమ్ కామ్స్ ఏవి వచ్చినా వదలకుండా చూసేదాన్ని! అమ్మాయి అబ్బాయి కలుస్తారు. ఇష్టపడతారు. పెళ్లి చేసుకుంటారు. కథ సుఖాంతం. లేదా ఏవో గొడవలు. విడిపోతారు. విషాదాంతం. ఎటు తిప్పి ఎటు తీసినా సినిమాల్లో ప్రేమ కథలన్నీ దాదాపు ఇంతే! కానీ అదే సినిమాలకు నిజ జీవితానికి ఉన్న తేడా అని, సినిమాలు ముగిసేచోటే అసలైన బంధాలు మొదలవుతాయని నేను థెరపిస్ట్ అయ్యాకే నాకు అర్థం అయ్యింది! థెరపిస్ట్‌గా గడిచిన పాతికేళ్లలో నేను కొన్ని వందల బంధాలని చాలా దగ్గర నుంచి గమనించాను. గొప్పలు చెప్పు కోవడం కాదు కానీ, నా దగ్గరికొచ్చిన జంటల్లో చివరి దాకా నిలిచేదెవరో, బంధాలని తెంపుకునేదెవరో వాళ్లని మొదటిసారి కలిసినప్పుడే పసిగట్టగలను. కానీ కొన్ని బంధాలు మాత్రం నాకు ఒక పట్టాన అంతుచిక్కవు. ఏళ్లు గడుస్తున్నా మనసును తొలుస్తూనే ఉంటాయి - ఆ రెండో కోవలోకి వస్తుంది జాక్, మెలిస్సాల జంట. మొదటి సెషన్‌కి మెలిస్సా ఒక్కతే వచ్చింది. నాతో అపాయింట్‌మెంట్ కూడా తనే తీసుకుంది. బాగా పొడుగు. ఐదడుగుల ఏడంగుళాలు ఉంటుందేమో. నీలి కళ్లు, బ్లాండ్ జుట్టు, శ్రద్ధగా పెంచిన గోళ్లు... చూడ్డానికి ఆకర్షణీయమైన యువతి. భర్త జాక్ గురించి చెప్పేటప్పుడు తన మొహంలో గర్వం, తన గురించి తాను మాట్లాడేటప్పుడు పశ్చాత్తాపం. వాళ్ల వైవాహిక బంధాన్ని గురించి చర్చిస్తున్నప్పుడు అమితమైన ప్రేమ, అంతుపట్టని బాధ, రెండూ- ఇవన్నీ గుర్తొచ్చి మెలిస్సా రికార్డింగ్ ఆన్ చేశాను.

వేమూరి యజ్ఞజ్యోతి, వృత్తి కెమికల్ ఇంజినీర్, ప్రవృత్తి పిల్లలకి తెలుగు పాఠాలు చెప్పడం, సైకిలు తొక్కడం. స్వస్థలం హైదరాబాద్. గత 22 ఏళ్లుగా నివాసం పోర్ట్లాండ్, ఓరిగన్‌లో...

*

"నేనూ, జాక్, పోర్ట్‌లాండ్‌లో ఒకే హైస్కూల్లో చదువుకున్నాం. తను మిగతా అబ్బాయిల్లాగా అల్లరి చిల్లరి వేషాలు వేసేవాడు కాదు. సైన్స్ అంటే పిచ్చి. ఎప్పుడూ ఏదో ప్రయోగాల గురించే ఆలోచిస్తుండేవాడు. ఎవరితోనూ పెద్దగా కలిసేవాడు కాదు. చొరవ తీసుకుని కాఫీకి, సినిమాలకి లాక్కెళ్తుండేదాన్ని. కాలేజీలో ఉన్న రోజుల్లో కూడా మేము డేటింగ్ చేసాం. కానీ తను పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం పోర్ట్‌లాండ్ నుంచి మూడు గంటల దూరంలోని సియాటిల్ వెళ్లిన తర్వాత మాత్రం మా మధ్య కొంచెం బ్రేక్ వచ్చింది. తను డాక్టరేట్ రీసెర్చ్ పనిలో బిజీ అయిపోయాడు. నేను కూడా ఒకరిద్దరితో డేటింగ్ చేయడం, జాక్‌ని చూసిన కళ్లతో ఇంకెవరినీ ఊహించుకోలేక బ్రేకప్ చెప్పడం అయ్యింది. వారానికొక సారైనా జాక్‌కి ఫోన్ చేస్తుండేదాన్ని.

వీలైనప్పుడల్లా సియాటెల్ వెళ్లి తనతో ఉండేదాన్ని. నాకు తన మీద ప్రేమ ఉందని తనకు తెలుసు. నానుంచి కేవలం ఫిజికల్ రిలేషన్ షిప్ ఆశిస్తున్నాడని, ప్రేమ, పెళ్లి లాంటి బంధాలకి దూరమని కూడా తెలుసు. మా సావాసం అలా ఇద్దరికీ చాలా ఏళ్లుగా అలవాటైపోయింది.

కానీ తనకి ప్రొఫెసర్‌గా టెన్యూర్ వచ్చిన కొత్తల్లో ఒకసారి తనే నాకు ఫోన్ చేశాడు, కలుద్దామని. ఆశ్చర్యమేసింది. డిన్నరయ్యాక పెళ్లి ప్రస్తావన తెచ్చాడు. నేను నమ్మలేదు. ఆట పట్టిస్తున్నాడనుకున్నాను. 'అలా ఏమీ లేదు, జీవితంలో స్థిరపడదామనుకుంటున్నా' అన్నాడు. పేరున్న యూనివర్సిటీలో మంచి ఉద్యోగం. అంతకన్నా మంచి వ్యక్తిత్వం. తనంతట తానుగా వచ్చి పెళ్లి చేసుకుందాం అంటే కారణాలేవీ కనిపించలేదు. పెళ్లి చేసుకున్నాం. ఏడాదికే బోరిస్ పుట్టాడు. అలా నా జీవితం నేనే నమ్మలేనంత సాఫీగా గడిచిపోతున్న సమయంలో వచ్చిందో ఫోన్ కాల్. అప్పుడు రాత్రి పన్నెండు దాటింది. హడావిడిగా లేచి వెళ్లిపోయాడు. ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్ ప్రాబ్లెమ్స్ వచ్చినప్పుడు అలా వెళ్లడం మామూలే అని పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఆరోజు నుంచి జాక్‌లో

చాలా మార్పు కనిపించింది. చాలా పరధ్యానంగా ఉంటాడు. అలా అని నాకు, బోరిస్‌కి ఎలాంటి లోటు చెయ్యట్లేదు. కానీ ఏదో తేడా జరిగిందనిపిస్తోంది. ఒకసారి అడిగేశాను, 'ఎవరితోనైనా అఫైర్ ఉందా' అని. 'ఛ ఛ అలాంటిదేం లేద'న్నాడు. నాకు అబద్ధం చెప్పడు. చెప్పలేడు. అయినా జాక్ అలా ఏదో కోల్పోయినట్లు ఉండటం నన్ను తొలిచేస్తోంది. నాకు కూడా విసుగు, కోపం ఎక్కువయింది. అదంతా బోరిస్ మీద చూపిస్తున్నాను. ఇంకో పక్కన తనను అనుమానిస్తున్నా నన్న గిల్ట్ నిలవనియ్యట్లేదు. పిచ్చి పట్టినట్టనిపిస్తోంది."

రికార్డింగ్ ఆఫ్ చేస్తూ అప్పటి నా ఆలోచనలు గుర్తు చేసుకున్నాను.

నిప్పు లేకుండా పొగ రాదు. ఏ కారణం లేకుండా ఒక భార్యలో తన భర్తపట్ల ఇలాంటి అభద్రతాభావం రాదు. జాక్ తన వైపు నుంచి ఏం చెప్తాడో అన్న కుతూహలం కలిగింది. వచ్చేవారం జాక్‌తో మాట్లాడతానని, మనసు విప్పి ఇద్దరూ మాట్లాడుకుంటే తప్పకుండా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మెలిస్సాకి ధైర్యం చెప్పాను.

నా దగ్గరికి మొదటిసారి మాట్లాడ్డానికి వచ్చిన సగటు భర్తలందరూ వాళ్లని వాళ్లు సమర్థించుకునే ధోరణిలో ఉంటారు. భార్య చెప్పినవన్నీ వట్టి అపోహలని చెప్పి నమ్మించాలని చూస్తారు. నెమ్మదిగా అడగాల్సిన ప్రశ్నలడిగితే నిజాలు యథాలాపంగానే దొర్లిపోతాయి. నాకిదంతా కొట్టినపిండే అనుకుని ముందస్తు తయారీ ఏమీ లేకుండా క్లినిక్‌కి వెళ్లానారోజు.

ప్రొఫెసర్ కదా, సూట్, టై వేసుకుని చివరి నిమిషంలో హడావిడిగా వస్తాడనుకున్నాను. నీలం రంగు జీన్స్, గళ్ల వులెన్ చొక్కా వేసుకుని సమయాని కంటే పావుగంట ముందరే వచ్చి లాబీలో కూర్చున్నాడు. ఆరడుగుల పైన రెండు-మూడు అంగుళాలుంటాడేమో.

పొడుగుకి తగ్గ సౌష్ఠవం! మెలిస్సా అందానికి తగిన జోడీ అని అప్రయత్నంగానే అనుకున్నాను. లోపలికి వస్తూనే నన్ను చాలా మర్యాదగా పలకరించాడు. నేననుకున్నట్లు కాకుండా సూటిగా తన వైవాహిక జీవితాన్ని, తన భార్యను బాధపెడుతున్న ఆ కీలక మలుపుని నాకు పరిచయం చేశాడు. జాక్ థెరపీ సెషన్ రికార్డింగ్ ప్లే చేశాను.

*

"మెలిస్సాకి నా ప్రవర్తన మూలంగా ఇబ్బంది కలుగుతోందని నాకు అర్థమయ్యింది. అందుకే మీ దగ్గరికి వెళ్లమని నేనే చెప్పాను. తను మీకు చెప్పే ఉంటుంది, నాకు వచ్చిన ఫోన్ కాల్ గురించి. అది నేను ప్రేమించిన పవిత్ర అనే ఒక అమ్మాయి నుంచి, తన గురించి మెలిస్సాకి తెలియదు, నేనే చెప్పలేదు. పవిత్ర ఇండియా నుండి పీ.హెచ్ కోసం ఎఫ్-1 స్టూడెంట్ వీసా మీద సియాటిల్ వచ్చింది. యూనివర్సిటీలో నా అడ్వైజర్ డా. వెసన్ ల్యాబ్‌లోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేరింది. ఉండటం క్యాంపస్ డార్మ్‌లో ఉండేది కానీ పగలూ రాత్రీ ల్యాబ్‌లోనే గడిపేది. అన్నీ చాలా నిశితంగా గమనించేది. ల్యాబ్ రిపోర్ట్స్ అద్భుతంగా రాసేది. నన్ను బాగా ఆలోచింపజేసే ప్రశ్నలడుగుతుండేది. మా ఫీల్డ్‌లో ఆడవాళ్లు చాలా అరుదు. అందులో ఇండియన్ తనొక్కతే. రీసెర్చ్ పట్ల తనకున్న శ్రద్ధ, తెలియని విషయాలు తెలుసుకోవాలనే తపన, అన్నింటికన్నా మించి తన అమాయకత్వం నన్ను మొదటిరోజు నుంచే విపరీతంగా ఆకర్షించేవి.

నా ఏడేళ్ల వయసులో మా అమ్మానాన్న విడిపోయిన రోజే నాకు మనుషులన్నా బంధాలన్నా నమ్మకం పోయింది. అలాంటి నేను పవిత్రని చూడబోతున్నానన్న ఉత్సాహంతో ప్రతిరోజు నిద్ర లేవడం, పవిత్రకి ఇంతలా అట్రాక్ట్ అవ్వడం నన్ను ఒక్కోసారి భయపెట్టేవి. అందుకే పనిగట్టుకుని తనతో దురుసుగా ఉండేవాడిని. ఒకరోజు పొద్దున్న తను ల్యాబ్‌కి రావడం పావుగంట ఆలస్యం అయ్యింది. తను వచ్చేదాకా నాకు కాళ్లూ చేతులూ ఆడలేదు. తీరా వచ్చాక, 'గుడ్ ఆఫ్టర్నూన్, మిస్' అని విసురుగా చెప్పి వెళ్లిపోయాను. తను రోజూ రాసే ల్యాబ్ రిపోర్ట్స్ కావాలని వంకలు పెడుతూ ఉండేవాడిని - ఈ డ్రాయింగ్‌లో స్కేల్ సరిగ్గా లేదు, ఆ డేటా టేబిల్ ఫాంట్ బాలేదంటూ. ఆ తర్వాత నుంచి తను రిపోర్ట్‌లో

కార్టూన్లు, సరదా కొటేషన్స్ లాంటివి చివరలో చిన్నగా ఇరికిస్తూ తెలివిగా నా మీద చురకలు వేస్తుండేది. నేను అవేమీ చూడనట్టే నటించేవాడిని.

ఒకసారి డా. వెసన్ మా గ్రూప్ వాళ్లందరినీ థాంక్స్ గివింగ్ డిన్నర్‌కి పిలిచాడు. పవిత్ర దగ్గర కారు లేదు – డ్రైవింగ్ కూడా రాదని నాకు ఆరోజే తెలిసింది. రెండు బస్సులు మారి వచ్చింది. ఆరోజు భోజనాల దగ్గర అందరూ చాలా ఉత్సాహంగా క్రిస్మస్ సెలవుల గురించి మాట్లాడుకుంటున్నప్పుడు తను మెల్లగా చెప్పింది 'ఈసారి ఇండియా వెళ్లట్లేదు, డార్మ్‌లోనే ఉంటున్నా'నని. డిన్నర్ అయ్యాక తిరిగి వెళ్లేటప్పుడు నేను నా కార్లో దిగబెట్టాను. దారిలో వాళ్ల కుటుంబ సమస్యల గురించి చెప్పింది. 'సంప్రదాయాలకు పెద్దపీట వేసే దిగువ మధ్యతరగతి కుటుంబం మాది. నేను చదువులో చాలా చురుకని, నా ఇష్టాన్ని కాదనలేక, తాహతుకు మించి అప్పు చేసి మరీ నన్ను ఇక్కడికి పంపారు. మూణెల్ల క్రితమే అమ్మానాన్నలకి చెప్పకుండా మా అక్క లవ్ మ్యారేజ్ చేసుకుంది. దీంతో మా కుటుంబంలో చాలా గొడవలు నడుస్తున్నాయి. ఇలాంటి సమయంలో అక్కడి కెళ్లడం కన్నా ఇక్కడే ఉండటం నయం, టికెట్ ఖర్చులు కలిసొస్తాయి.' ఎంత బాధ్యత గల అమ్మాయి కదా అనుకున్నాను. కానీ ఎప్పటిలాగే ఏదో సంబంధం లేని జోక్ వేశాను– 'లవ్ మేరేజ్? అంటే, మామూలుగా ఇండియన్ మేరేజెస్‌లో లవ్ ఉండదా?' అని.

క్రిస్మస్ సెలవలకి నేను కూడా పోర్ట్‌లాండ్ వెళ్లకుండా సియాటిల్‌లోనే ఉండిపోయాను. ప్రతిరోజూ ల్యాబ్‌కి వెళ్లేవాడిని... తనను కలవచ్చని. కానీ రీసెర్చ్ పని మీదే వస్తున్నట్టు నటించేవాడిని.

ఒకరోజు మంచు పడటం వల్ల బస్సులు ఎక్కువగా తిరగకపోవడంతో తనని వాల్‌మార్ట్‌కి, ఇండియన్ స్టోర్‌కి తీసుకెళ్లమని అడిగింది. తను అలా అడిగినందుకు లోపల ఎగిరి గంతేసినా బయటికి మాత్రం 'ఓ, ఓకే' అని అయిష్టంగా తలూపాను. ఆ మర్నాడు నా కోసం బిర్యానీ చేసి తీసుకొచ్చింది. 'ఇది ప్రపంచంలోనే అతి గొప్ప వెజ్ దమ్ బిర్యానీ – ఎంతో అదృష్టముంటే కానీ

దొరకదు' అంది. నాకు కారాలు అలవాటు లేక కొంచెం దగ్గి 'ఏంటీ, నా మీద రివెంజా?' అని వెటకారంగా అడిగాను.

ఆదే వారంలో తనకు డ్రైవింగ్ నేర్పించి లైసెన్స్ ఇప్పించాను. తనో సెకండ్ హ్యాండ్ కారు కొనుక్కోడంలో కూడా సాయం చేశాను. ఇవన్నీ తనంటే ఇష్టంతో చేసినా తప్పక చేసినట్టు కవర్ చేశాను. 'హమ్మయ్య నీ కార్ నీకుంది. ఇంక నేను నీకోసం డ్రైవర్ ఉద్యోగం చెయ్యక్కర్లేదని.

క్రిస్మస్ రేపనగా ల్యాబ్ మూసి వెళ్లిపోతుంటే అడిగింది, 'పోర్ట్‌లాండ్ ఇక్కడి నుంచి మూడు గంటలే కదా, మీ అమ్మానాన్నల దగ్గరి కెళ్లకుండా ఇక్కడే ఎందుకు ఉన్నావ'ని. 'వెళ్తే అమ్మో, నాన్నో, ఎవరో ఒకరి దగ్గరికే వెళ్లగలను విడాకుల సైడ్ ఎఫెక్ట్స్ చిన్నప్పటి నుంచీ. అందుకే నాకు ఈ హాలిడేస్ అంటే చిరాకు' అనేంతలో నా చేతికి తన చెయ్యి వెచ్చగా తగిలింది. కాసేపు మా చేతులు, చూపులు అలా కలిసే ఉండి పోయాయి. తనే ముందర తేరుకుంది.

'అంత మాత్రం దానికి పాపం క్రిస్మస్‌ని ఎందుకు చిరాకుపడటం, ఈసారి మనిద్దరం కలిసి సెలబ్రేట్

చేసుకుందాం' అంది. ఆ సాయంత్రం దగ్గరలోని ఇండియన్ రెస్టారెంట్‌కి వెళ్లాం. 'బిర్యానీ బాగుంది, కానీ నీ రివెంజ్ బిర్యాని అంత కాదులే' అని నేనంటుంటే అందంగా నవ్వేసింది.

డార్మ్ దగ్గర తనని దింపేసి బయలుదేరుతుంటే తను నన్నే తదేకంగా చూస్తూ– 'నీతో ఉంటే ప్రతీరోజూ పండగే. జాక్, మెర్రీ క్రిస్మస్!' మనస్ఫూర్తిగా చెప్పింది. ఆ రాత్రి నుంచి నాకు పవిత్ర, రీసెర్చ్ తప్ప వేరే ప్రపంచంతో పని లేదనిపించింది.

*

రోజులు క్షణాల్లో పరిగెత్తాయి. పవిత్ర సహకారంతోనే నేను మూడు రీసెర్చ్ పేపర్లు రాయగలిగాను. పవిత్ర డాక్టరేట్ పూర్తిచేసి డాక్టర్ ఆకెళ్ల అయ్యింది. వెసన్ గ్రీన్ కార్డ్ స్పాన్సర్ చెయ్యడంతో మా గ్రూప్‌లోనే పోస్ట్ డాక్ రీసెర్చ్ మొదలుపెట్టింది. నాకూ అదే సమయంలో ప్రొఫెసర్ ట్రాక్‌లో టెన్యూర్ వచ్చింది.

డాక్టర్ వెసన్ నన్నడిగారు ఒకరోజు 'పవిత్ర రీసెర్చ్ టాపిక్ నీ వర్క్‌కి చాలా దగ్గరగా ఉంది కాబట్టి నువ్వే ఫార్మల్‌గా తన రీసెర్చ్‌ని గైడ్ చెయ్యొచ్చు కదా' అని.

'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్, వద్దు డాక్' అన్నాను. ఆయనకు వెంటనే వెలగలేదు. కొన్ని సెకన్ల తర్వాత నా కళ్లలో మెరుపులు చూసి విషయం పసిగట్టేశారు. 'నాకు తెలియకుండా చాలానే శోధనలు జరుగుతున్నాయి మన ల్యాబ్‌లో. తనకు ఇక్కడే ప్రపోజ్ చేస్తావా ఏంటి' అంటూ నవ్వుతూ వెళ్లిపోయారు. ఆయనతో మాట్లాడిన తర్వాతే పవిత్రతో నా బంధం ఎటు వెళ్లబోతోందన్న ఒక స్పష్టత వచ్చింది నాలో.

మనసులో మాట పవిత్రకి చెబుదామనుకునేలోపు తనే నాకు పెద్ద షాకిచ్చింది. పోర్ట్‌లాండ్‌లో ఉండే ఒక ఇండియన్ అబ్బాయితో వాళ్ల అమ్మానాన్నలు పెళ్లి కుదిర్చారట. అతనికున్న వీసా సమస్యల మూలంగా పెళ్లి కోసం ఇండియా వెళ్లట్లేదనీ, ఆ వీకెండ్ కోర్టులో పెళ్లనీ, ఆ వెంటనే పోర్ట్‌లాండ్‌కి వెళ్లిపోతున్నామనీ చాలా క్లుప్తంగా చెప్పేసింది.

తల తిరిగిపోయింది.

'వాట్ !! ఏంటిదంతా? మరి మన సంగతేంటి?' పిచ్చిపట్టిన వాడిలా అరిచాను. 'జాక్, నీకూ నాకూ మధ్య



ఏముందో మనమెప్పుడూ ప్రత్యేకించి మాట్లాడక పోయినా ఆ అవసరం లేదనే అనుకుంటున్నా. నా ప్రపంచంలో ఎప్పటికీ నువ్వే అందరికన్నా ఎత్తులో ఉంటావు. చాలా వేర్వేరు ప్రపంచాలు మనవి. మా అమ్మావాళ్లు ఇప్పటికే అక్క విషయంలో నలిగిపోయి ఉన్నారు. నాకు చూసిన పెళ్లికొడుకు మాకు దూరపు చుట్టాల అబ్బాయి. నేనతన్ని పెళ్లి చేసుకోవడం మా అమ్మానాన్నలకి చాలా అవసరం. వాళ్లు నా కోసం ఎంతో చేశారు. వాళ్లు చెప్పిన సంబంధం చేసుకుని వాళ్లకి కాస్తయినా ప్రశాంతతనివ్వడం నా కనీస బాధ్యత. ఎప్పటికైనా ఇదంతా అర్థం చేసుకోగలవనే ఆశిస్తున్నాను."

పవిత్ర అంత స్పష్టంగా తన నిర్ణయం చెప్తూ ఉంటే ఎలా స్పందించాలో అర్థం కాలేదు. మొక్కుబడిగా కంగ్రాట్స్ చెప్పి బయటకు వచ్చేశాను.

చాలా రోజులు రీసెర్చ్ మీద దృష్టి పెట్టలేకపోయా. ఒంటరిగా ల్యాబ్‌లో ఉంటే ఎప్పుడూ పవిత్ర ఆలోచనలే వచ్చేవి. మొదట్లో తనని తలచుకుంటేనే కోపం కట్టలు తెంచుకునేది. నాకూ జీవితంలో ఒక తోడంటూ ఉంటేనే కానీ ఈ ఫేజ్ నుంచి బయటపడలేననిపించింది. వెంటనే మెలిస్సా కళ్లలో మెదిలింది. చిన్నప్పటి నుంచి నన్నంతగా ఇష్టపడే మెలిస్సాని వదిలేసి నన్ను కాదను కొని వేరే పెళ్లి చేసుకున్న పవిత్ర గురించి ఆలోచించడం మూర్ఖత్వం అనిపించింది. నా మనసులో పవిత్ర చాప్టర్ ముగిసిపోయింది. ఇప్పుడు అనవసరంగా తన గురించి మెలిస్సాకి చెప్పడంలో అర్థంలేదు. పైగా 'పవిత్ర దొరక లేదు కాబట్టి నా దగ్గరికి వచ్చావు. నీకు నేనొక బ్యాకప్ ఆప్షన్ కదా' అని మెలిస్సా అనుకుని నొచ్చుకునే అవకాశం ఉంది. అందుకే పవిత్ర విషయం మెలిస్సాకి చెప్పలేదు. కొద్దిరోజుల తరవాత మెలిస్సాకి ప్రపోజ్ చేసి పెళ్లి చేసుకున్నాను.

నేను అనుకున్నట్లుగానే కల్లోలంగా ఉన్న నా మనసుని తన ప్రేమతో ఒక ఒడ్డుకి చేర్చింది మెలిస్సా. కొద్దిరోజుల్లోనే మామూలు మనిషినైపోయాను. ల్యాబ్, మెలిస్సా, ఆ తర్వాత బోరిస్, ఇంతే నా లోకం అనుకున్న సమయంలో పవిత్ర నాకు హఠాత్తుగా ఆ రాత్రి ఫోన్ చేసింది. తన భర్త చేతిలో దారుణంగా మోసపోయానని చెప్పింది. వాడు తనని కేవలం గ్రీన్ కార్డు కోసం పెళ్లి చేసుకున్నాడట. తన కారు, బ్యాంకు సేవింగ్స్ అన్నీ మెల్ల మెల్లగా మాయమాటలు చెప్పి తన పేరు మీదకి మార్చు కున్నాడట. ఇండియాలో ఉన్న వాళ్ల అమ్మానాన్నలకి చెప్తే తననే ఎలాగోలా సర్దుకు పొమ్మన్నారట. తను ధైర్యం చేసి ట్రైన్ ఎక్కి సియాటిల్ వచ్చేసింది. 'డా. వెసన్ సబాటికల్‌లో ఉన్నారు, ఊర్లో లేరు – నువ్వు తప్ప నాకు ఇక్కడ ఎవ్వరూ తెలియదు, సాయం చేస్తావా?' అంది. లేచి వెంటనే బయలుదేరాను.

పవిత్రని ట్రైన్ స్టేషన్ దగ్గర చూసి గుర్తుపట్ట లేకపోయా. మొహం పీక్కుపోయింది. 'అనవసరపు గొడవలు ఎందుకు అని నిన్ను కాదని వెళ్లిపోయాను. ఇప్పుడు చూడు, కాంప్లికేషన్స్‌కి కేరాఫ్ అడ్రెస్ అయ్యాను' అంది బాధలోనే నవ్వుతూ.

నాకు తెలిసిన వాళ్ల ద్వారా ఆ రాత్రికి రాత్రే పవిత్ర ఉండడానికి డార్మ్ ఏర్పాటుచేశాను. నా గ్రూప్‌లోనే పోస్ట్ డాక్‌గా తనని తీసుకున్నాను. డా. వెసన్ తిరిగొచ్చాక విషయం తెలుసుకుని 'ఇక్కడ ఏం జరుగుతోంది' అని నన్ను నిలదీశారు. 'ఈసారి ఎలాంటి కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్ లేదు, డాక్' అన్నాను, నా కళ్లలో ఎలాంటి భావోద్వేగాలూ ఆయనకి కనపడనివ్వలేదు.

రీసెర్చ్ విషయంలో డోకా లేదు. మేమిద్దరం కలిసి ఒక పెద్ద గ్రాంట్ సంపాదించాం ఈ మధ్యనే. కానీ పవిత్ర ఇంకా డిప్రెషన్‌లోనే ఉంది. నేను బుకా యించను. నాకు ఇప్పటికీ పవిత్ర అంటే చాలా ఇష్టం. తన మనసుకి అంత గాయమై కష్టపడుతుంటే నేను మామూలుగా ఉండలేకపోతున్నా. అలా అని మెలిస్సాని వదిలేసి పవిత్రతో నా సుఖం నేను చూసుకునేంత స్వార్థ పరుడినీ కాదు. నా మనసులో ల్యాబ్, ఇల్లు వేరుగా ఉంచాలని నా శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాను, కానీ కొన్ని అలజడులు ఒక్కోసారి నాతోబాటే ఇంటికి వస్తున్నాయి.

ఈ విషయాలన్నీ మెలిస్సాకి చెప్పచ్చు కానీ ఒకప్పుడు తన భర్త ఇష్టపడి పెళ్లి చేసుకుందామనుకున్న అమ్మాయి, ఇప్పటికీ ఇష్టపడుతున్న అమ్మాయి, ఇప్పుడు తనతోనే పని చేస్తోంది, రోజూ వాళ్లిద్దరూ మాట్లాడు



కుంటున్నారు– అంటే తను అర్థం చేసుకోలేకపోవచ్చు. కోపపడి నా నుంచి దూరంగా వెళ్లిపోవచ్చు. తల్లిదండ్రులు విడిపోతే పిల్లలకి ఎంత కష్టంగా ఉంటుందో నాకు తెలుసు. మేము విడిపోతే అందరికన్నా ఎక్కువ నష్టం బోరిస్‌కే. అందుకే మెలిస్సాకి ఇవేమీ ఇంతకాలం చెప్పలేదు. నా వల్ల మెలిస్సాకి, బోరిస్‌కి ఎలాంటి లోటూ రాకూడదు, రాదు కూడా.

ఒక్క మాటలో చెప్పాలంటే పవిత్ర అంటే నాకు ప్రేమ, కానీ నేను తనకి చూపించగలిగేది నా స్నేహం మాత్రమే. కానీ మెలిస్సా– నా చిరకాల స్నేహం. తనకి ప్రేమను పంచడం నా బాధ్యత.

మనసులో ఎన్ని భావాలు అదిమి పెట్టుకున్నా మన మాటలద్వారా చేతలద్వారా వ్యక్తపరిచే భావాలే మన బంధాలని నిర్వచిస్తాయి. ఏమంటారు?"

జాక్ అన్నీ తనే చెప్పేశాడు – ఒక థెరపిస్ట్‌గా నేనడగడానికి ఏమీ మిగల్చకుండా! వంట వచ్చినోడికి వండిపెట్టడం ఎంత కష్టమో అన్నిటినీ లోతుగా పరిశీలించే ప్రొఫెసర్లకి థెరపీ చెయ్యడం అంతే కష్టం అనుకుంటూ రికార్డర్ ఆపేశాను!

*

ఆ తర్వాత ఒక్కసారి మాత్రమే జాక్, మెలిస్సా నా దగ్గరికి వచ్చారు. ల్యాబ్‌లో ఒత్తిడి మూలంగానే పరధ్యానంగా ఉంటున్నాడని, మెలిస్సా, బోరిస్‌ల కన్నా తనకు ప్రపంచంలో ఇంకెవ్వరూ ఎక్కువ కాదనీ చెప్పి నచ్చజెప్పాడు. ఆ రోజు సెషన్ ముగిసేసరికి మెలిస్సా మనసు కుదుటపడినట్టే అనిపించింది.

కానీ నాకే ఎక్కడో అసంతృప్తి – మనసులో ఎన్నో ప్రశ్నలు. జాక్, మెలిస్సాలు ఇప్పుడు కలిసే ఉన్నారు. కాబట్టి వాళ్ల కథ సుఖాంతం అనాలా? మెలిస్సాకి పవిత్ర గురించి తెలిస్తే? ఎలా రియాక్ట్ అవుతుంది?

పవిత్ర మీద తనకున్న ప్రేమని మెలిస్సా దగ్గర దాచాడు. మరి జాక్ చేస్తున్నది మోసం కాదా? పవిత్ర–జాక్‌లు పెళ్లి చేసుకోలేదు కాబట్టి ఆ ప్రేమకథ విషాదాంతం అనాలా? వాళ్లిద్దరూ రీసెర్చ్ ప్రపంచంలో కలిసే ఉంటున్నారు. వాళ్ల రంగంలో ఎన్నో అద్భుతమైన పబ్లికేషన్స్‌కి ప్రాణం పోస్తున్నారు. కాబట్టి వారి కథా సుఖాంతమేనా? జాక్–మెలిస్సా–పవిత్రల ముక్కోణపు ప్రేమకథకి ముగింపు ఎలా ఉండబోతోంది? నాకేమీ అర్థం కావట్లేదు.

మనుషులు, మనసులు, బంధాలు– ఎంత క్లిష్టమైనవో కదా! అదీ ఒకందుకు మంచిదే. నాలాంటి థెరపిస్ట్ల బతుకుదెరువుకి కొదవుండదు!

అన్నట్టు నేను జాక్, మెలిస్సాల గురించి ఇప్పుడు ఇంతగా ఎందుకు ఆలోచిస్తున్నానో తెలుసా?

నా క్యాలెండర్‌లో రేపటికి ఒక కొత్త అపాయింట్‌మెంట్ కనిపించింది. క్లయింట్ నింపిన ఫార్మ్ చూశాను ఇప్పుడే. ఆమె పేరు పవిత్ర ఆకెళ్ల. వయసు 29, వృత్తి: యూనివర్సిటీ ఆఫ్ సియాటిల్‌లో పోస్ట్ డాక్. *

నివాళి...

❖ ఖదీర్‌బాబు

పుష్పక విమానంలో సింగీతం పయనం



సింగీతం శ్రీనివాసరావు టైమ్ మిషన్ ఎక్కారు. అయితే ఆయన భౌతిక శరీరమే అంతరిక్ష సెట్‌కు చేరుకుంటుంది. ఆయన తన సినిమాలతో అమరుడై 'మానసవీణ మధుగీతం' ఆలపిస్తూనే ఉంటాడు. కె.వి. రెడ్డి శిష్యుడు... గురువును మించిన శిష్యుడయ్యాడు. ఆయనకు జానర్ లేదు. 'మూకీ' నుంచి 'మరుగుజ్జు' వరకు చేయని ప్రయోగం లేదు. 94 ఏళ్ల వయసులో కూడా దర్శకత్వం వహించిన అలుపెరుగని సృజనమూర్తి. సింగీతం సినీ జీనియస్. ఆయనకు వీడ్కోలు.

ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, స్క్రీన్ రైటర్, నిర్మాత, సంగీత దర్శకుడు, నటుడు సింగీతం శ్రీనివాసరావు (94) ఇక లేరు. వయోభారంతో కూడిన ఆరోగ్య సమస్యలతో ఆయన చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అక్టోబర్ 6, శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా ఉదయగిరిలోని ఓ కన్నడ బ్రాహ్మణ కుటుంబంలో ఆయన జన్మించారు. తండ్రి రామచంద్రరావు ప్రధానోపాధ్యాయుడు, తల్లి శకుంతల బాయి వయొలిన్ వాద్యకారిణి. ఇటు విద్యార్థిగా, అటు నాటకాలు... ఇలా రెండింటిలోనూ ప్రతిభను కనబరిచారాయన. చెన్నైలోని ప్రెసిడెన్సీ కళాశాల నుండి భౌతికశాస్త్రంలో పట్టభద్రుడయ్యారు.

భారతదేశపు అత్యంత బహుముఖ ప్రజ్ఞాశాలి, వినూత్న చిత్ర దర్శకుల్లో ఒకరిగా పేరు గడించారు సింగీతం. తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, ఆంగ్లంతో సహా పలు భాషల్లో సుమారు 60 చిత్రాలకు దర్శకత్వం వహించారు. ప్రయోగాత్మక విధానం ద్వారా దక్షిణ భారత సినిమాను విప్లవాత్మకంగా మార్చిన ఘనత ఆయనకు దక్కింది. 94 ఏళ్ల వయసులో సింగ్ గీతం సినిమాకి దర్శకత్వం వహించిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ సినిమా ఈ ఏడాది జూన్ 12న విడుదలైంది. సింగీతం శ్రీనివాసరావు సతీమణి లక్ష్మి కళ్యాణి 2022 మే 28న కన్నుమూశారు. చెన్నై సాలిగ్రామం భాస్కర కాలనీ పార్కులో కుమార్తె సుధా కార్తీక్, ఇతర కుటుంబ సభ్యులతో ఆయన కలిసి ఉంటూ వచ్చారు.

వారికి నివాళులు సమర్పిస్తోంది తానాపత్రిక.

నటుడు కమల్‌హాసన్ తన తండ్రిని కోల్పోయి చాలా కాలం అయ్యింది.

ఇప్పుడు తన సినీ తండ్రిని కోల్పోయారు. కమల్‌కు సింగీతం తండ్రి సమానులు.

*

సొమ్మొకడిది సోకొకడిదిలో కమల్‌హాసన్ డబుల్ యాక్షన్. తెలుగులో తమిళ హీరోని పెట్టి డబుల్ యాక్షన్ సినిమా తీయడం సింగీతం ప్రయోగం. అందులో తెలివైన కమల్‌హాసన్ మోసగాడైతే, అమాయక కమల్ హాసన్ డాక్టర్. ఆ డాక్టర్ స్థానంలో కూచున్న మోసగాడు పేషెంట్‌గా వచ్చిన రమాప్రభను గర్భవతిగా డిక్లేర్ చేయడమే కాకుండా ఆమె వాడాల్సిన మందుగా రేడియోలో విన్న అనాసిన్ రాస్తాడు. ఈ సరదా సరదా సినిమాను తెలుగు ప్రేక్షకులు నవ్వుతూ నవ్వుతూ హిట్ చేశారు. ఆ సినిమాలోని ‘ఆ పొన్ననీడన ఈ కన్నెవాడలో ఉన్నా... వేచి ఉన్నా...’ పాట రేడియోలో వస్తే కమల్, రోజారమణితో పాటు సింగీతం కూడా గుర్తుకు వస్తారు.

*

కమల్‌హాసనే సొంత నిర్మాణ సంస్థ పెట్టి అమావాస్య చంద్రుడు తీయాలనుకున్నప్పుడు సింగీతాన్నే దర్శకుడిగా తీసుకున్నాడు. ఎందుకంటే అప్పటివరకూ భారతీయ సినిమాల్లో అంధులుగా నటించే పద్ధతి వేరు. ఆ కృత్రిమ పద్ధతి నుంచి కమల్‌లోని నటుణ్ణి బయట పడేయాలంటే సింగీతమే గురువు. ఇంతకూ ఆ కథ ఏమిటి? మనిషికి చూపు లేకపోవచ్చు కానీ హృదయానికి ఉండదా? ప్రేమకు ఉండదా? అనుభూతికి ఉండదా? సినిమా విడుదలైనప్పుడు జనం ఎలా రిసీవ్ చేసుకోవాలో తెలియక కాస్త అయోమయం పడ్డారు. తర్వాత అది కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. ‘సుందరమో సుమధురమో చందురడంటిన చందన శీతలమో’... సుందర రామ్మూర్తి రాసిన సుందరగీతం ఇందులోదే.

*

పిచ్చికి మేధస్సు తోడవ్వాలి. అప్పుడు కళ కొత్తగా రాణిస్తుంది. అప్పుడెప్పుడో మూకీ సినిమాలు వచ్చేవి. ఇప్పుడెందుకు మూకీ తీయకూడదు అనుకున్నారు సింగీతం. ఇది మేధ. ఈ మేధను పిచ్చిగా నమ్మి ముందుకు వచ్చినవాడు కమల్‌హాసన్. భారతీయ సినిమాల్లో దక్షిణాది వారి ఘనత పుష్పక విమానం. మాట లేకుండా కేవలం ఆర్టిస్టుల ప్రెజెన్స్‌తో కథను అర్థం చేయించిన సినిమా అది. మాట ఉన్న సినిమా కంటే ఎక్కువగా ప్రేక్షకుడి మనసును తాకిన సినిమా. నవ్వించి ఏడ్పించిన సినిమా. ఆ చిన్న సినిమాలోనే ఎంత క్రియేటివిటీ.

రోజూ అలవాటైన థియేటర్ శబ్దాలను టేప్‌లో రికార్డు చేసుకొని వింటూ పడుకోవడం, కిడ్నాప్ చేసి ఎనీమా ఇవ్వడం, మంచు ఐసుతో హత్యకు ప్లాన్



చేయడం... హాలీవుడ్ వారు దిగదుడుపు. అన్నట్టు ఈ సినిమాకు సెన్సార్ ఎలా? ఏ రాష్ట్రం నుంచి తీసు కోవాలి? ఒక కిటుకు పాటించారు. ఏ భాషలో రిలీజ్ చేయాలనుకుంటే ఆ ప్రింట్‌లో కమల్ ఉంటున్న 'చావిడి'లోని రేడియోలో ఆ భాష ప్రకటన వినపడేలా చేశారు. బాగా తీస్తే మూకీ అయినా హిట్ చేస్తాం అని ప్రేక్షకులు తమ 'మౌత్ టాక్'తో నిరూపించారు. ఈ సినిమాలో పి.ఎల్. నారాయణ పాత్ర గుర్తుందా? ఆ బిచ్చగాడి దగ్గర డబ్బున్నా బిచ్చగాడే. సంపద ఉండి భార్యతో స్పర్థలున్నవాడు (కిడ్నాప్ అయినవాడు) కూడా సంతోషం లేని బిచ్చగాడే. జీవితం మనకు ఇచ్చేది మనం పొందడం తెలియాలి.

*

సీజీలు, గ్రాఫిక్సు ఇంకా హాలీవుడ్డే పూర్తిగా అందుకోని రోజుల్లో హీరోని మరుగుజ్జుగా చూపడమా? 'చూపలేమా?' అని అడిగాడు కమల్. చూపొచ్చు అన్నారు సింగీతం. విచిత్ర సోదరులు తయారైంది. 'రాజా చేయి వేస్తే అది రాంగై పోదులేరా' అని సింగీతం తన దర్శకత్వ నైపుణ్యమంతా ఉపయోగించి తీశారు. ఒక మామూలు కమల్‌హాసన్, మరో మరుగుజ్జు కమల్ హాసన్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించి జనానికి వింత పుట్టించారు. విచిత్రంగా ఉందే అనిపించారు. తీయడం లోనే కాదు కథ అల్లడంలోనూ కొత్తదనమే. మరుగుజ్జుకు కూడా మనసుంటుందనీ ప్రేమిస్తాడనీ సగటు జనానికి అర్థం చేయిస్తారు. అన్నీ సక్రమంగా ఉన్నవారే అన్నింటికీ అర్హులు అనే మూసను సింగీతం చాలా స్పృహతో బద్దలు కొట్టారు. ఇందులో నగేష్ చేత విలన్ వేషం వేయించడం విశేషం. మరుగుజ్జు పాడే ట్రాజెడీ గీతం 'నిన్ను తలచి మైమరచా' సమోన్నతంగా నిలబడింది.

*

స్క్రీన్ మీద ఒక కమల్ కనిపించడమే పండుగ అనుకుంటే నలుగురు కమల్‌హాసన్లు కనిపిస్తే? మైకేల్ మదన కామరాజు అదే. 'తిప్పు తిప్పు అంటూ ఉంటే స్కూటర్ తిప్పమన్నాడేమోనని కింద పడ్డానండీ' అని వంటవాడు కమల్ చెప్తుంటే థియేటర్ గొల్లుమంటుంది.

అవార్డులు

జాతీయ చలనచిత్ర పురస్కారాలు

1973 – ఉత్తమ తమిళ చలన చిత్రం: దిక్కట్ర పార్వతి

1988 – ఉత్తమ ప్రజాదరణ పొందిన వినోదాత్మక చిత్రం: పుష్పక (కన్నడ)

నంది అవార్డులు

1985 – ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత – మయూరి

1985 – ఉత్తమ దర్శకుడు – మయూరి

1992 – ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత – బృందావనం

1994 – ఉత్తమ దర్శకుడు – భైరవ ద్వీపం

2012 – జీవితకాల సాఫల్యానికి బి.ఎన్. రెడ్డి జాతీయ పురస్కారం

2011 – ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జీవితకాల సాఫల్య పురస్కారం

2019 – సాక్షి మీడియా ఎక్స్‌లెన్స్ జీవితకాల సాఫల్య పురస్కారం

2021 – 19వ చెన్నై అంతర్జాతీయ చలన చిత్రోత్సవం జీవితకాల సాఫల్య పురస్కారం

కర్ణాటక రాష్ట్ర చలనచిత్ర పురస్కారాలు

1982 – ఉత్తమ చిత్రంగా కర్ణాటక రాష్ట్ర పురస్కారం (ప్రథమ స్థానం) – హాలు జేను

1985 – ఉత్తమ స్క్రీన్ ప్లేకి కర్ణాటక రాష్ట్ర పురస్కారం– భాగ్యద లక్ష్మి బారమ్మ

1986 – ఉత్తమ స్క్రీన్ ప్లేకి కర్ణాటక రాష్ట్ర పురస్కారం – ఆనంద్

ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్

1974 – ఉత్తమ చిత్రంగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారం – తమిళం – దిక్కట్ర పార్వతి

1985 – ఉత్తమ దర్శకుడిగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారం (తెలుగు) – మయూరి

1987 – ఉత్తమ దర్శకుడిగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారం కన్నడ – పుష్పక విమాన

ఆరోగ్యకరమైన హాస్యం జీనియస్‌లకే సాధ్యం. ఈ సినిమాలోని 'భీం భాయ్... భీం భాయ్' జోక్ ఇప్పటికీ ప్రేక్షకుల వాడుకలో ఉంది. అసలు ఈ సినిమాలోని రెండు పాత్రలను తీసుకొని, ఆ ఇన్‌స్పిరేషన్‌తో అదుర్స్ రాసుకున్నారా అని అనిపిస్తుంది. ఈ సినిమాలో టైటిల్స్ పడేటప్పుడు వచ్చే పాటను సింగీతం పాడటమే కాదు... నటిస్తారు కూడా. ఈ కామెడీ వరుసలోనే నవ్వండి లవ్వండి, ముంబై ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ముంబై ఎక్స్‌ప్రెస్‌ను చూసిన ప్రతిసారీ కొత్తగా నవ్వు వస్తుంటుంది. ఇంకొక ముఖ్యమైన సినిమా ఆడవాళ్లకు మాత్రమే. వర్క్‌ప్లేస్ సెక్సువల్ హెరాస్‌మెంట్ మీద దక్షిణాదిలో వచ్చిన తొలి సినిమా ఆడవాళ్లకు మాత్రమే. ఇందులో హెరాస్ చేసే బాస్‌గా నాజర్, బుద్ధి చెప్పే స్త్రీలుగా రేవతి, ఊర్వశి నటించారు.

*

చాలామంది సినిమా పరిశ్రమలో 'చూద్దాం' అని వస్తారు. కొందరు 'చేద్దాం' అని వస్తారు. మరికొందరు 'నిలబడదాం' అని వస్తారు. చాలా కొద్దిమంది మాత్రమే 'మన శాశ్వత ముద్రను వదిలిపెడదాం' అని వస్తారు. అలాంటి వాళ్లు లెజెండ్స్ అవుతారు. సింగీతం లెజెండ్. దర్శకత్వం తెలిసినవాడు ఒక్కో కథకు ఎలా దర్శకత్వం వహించాలో అలవోకగా తెలుసుకుంటాడు. అది తెలియనివాడు ఒకే కథను ఒక్కలాగే చెప్తూ కనుమరుగవుతాడు. సింగీతం కెమెరాతో కథ చెప్పగలడు. ఆ కథ పంతులమ్మ అయితే ఒక రీతిలో చెపుతాడు. అమెరికా అమ్మాయి అయితే మరో రూపులో చెపుతాడు. మరి బయోపిక్ అయితే? దానినీ సినీ గ్రామర్‌లోకి తెచ్చి హిట్ కొడతాడు.

నిజ జీవితంలో కాలు పోగొట్టుకున్న డాన్సర్ సుధా చంద్రన్ జీవిత కథను తెర మీద చూపాలనుకున్నప్పుడు దానికి రక్తమాంసాలను, ఉద్వేగ ఉద్విగ్నతలను, సంఘటనలను, ఆరోహణలో సాగే కథను ఇవ్వడం సామాన్యం కాదు. మయూరితో సింగీతం ఆ ఘనతను సొంతం చేసుకున్నారు. బయోపిక్‌లు ఎలా తీయాలో తెలియని రోజుల్లో తెలుగులో వచ్చిన క్లాసిక్ మయూరి. 'ఇది నా ప్రియనర్తన వేళ'... బాల సుబ్రహ్మణ్యం చేత సంగీతం చేయించడం సింగీతం మార్క్.

*

కె.వి. రెడ్డికి తాను అసిస్టెంట్‌గా పనిచేసిన మాయాబజార్ తీసిన సంస్థకు సింగీతం అందించిన గురుదక్షిణ భైరవద్వీపం. జానపదాల ఊసులేని సమయంలో జానపదం తీసి సూపర్ డూపర్ హిట్ సాధించాడాయన. బాలకృష్ణకు ఈ సినిమా కలికితురాయిగా నిలిచింది. విజయావారి కథల వరుసలో రావి కొండలరావు కల్పించిన ఈ కథను టెక్నికల్‌గా టాప్‌క్లాస్ ప్రమాణాలతో చెప్పాడాయన. మాధవపెద్ది సురేష్‌ను సంగీతానికి తీసుకోవడం కూడా ఒక ప్రయోగమే. సాధారణంగా అంత పెద్ద సినిమాకు ఊపులో ఉన్న ఇళయరాజానో, చక్రవర్తినో తీసుకోవాలి. కానీ మాధవపెద్దితో పాటలన్నీ హిట్ చేశారు సింగీతం. దాని ఆర్‌ఆర్

కూడా అద్భుతం. నాటి 'నరవరా కురువరా' పాట ఈ సినిమాలో 'నరుడా ఓ నరుడా'గా మారడం సింగీతం స్పెషల్.

*

దర్శకులు బాగా చదువుకోవాలి. చదువుతూ ఉండాలి. మన దగ్గర పుస్తకాలు చదివే దర్శకులు తక్కువ. కానీ సింగీతం గొప్ప చదువరి. అంతేకాదు, కథలు రాసే రచయిత కూడా. ఆయన సంగీతజ్ఞానం అపారం. ప్రపంచ సినిమాల స్క్రీన్‌ప్లేలు కొట్టిన పిండి. సాహిత్యంలో గొప్ప క్లాసిక్స్ తెలుసు. అందుకే ఆయన మనసులో 'టైమ్ మిషన్' ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనే *ఆదిత్య 369* అనే అపూర్వ సినిమాగా మారింది. తెలుగువారు ఈ సినిమాలో టైమ్ మిషన్ ఎక్కారు. తమకెంతో ఇష్టమైన రాయలవారిని చూశారు. తెనాలి రామకృష్ణుడి కొంటె చేష్టలకు పగలబడి నవ్వారు. యంగ్ డైరెక్టర్ల కంటే చాలా గొప్పగా ఆ కాలానికి తగ్గ టేకింగ్‌తో *ఆదిత్య 369* తీశారు సింగీతం. దాని సీక్వెల్ గురించి అనేక ఆలోచనలు సాగాయి. ఇకమీద ఆ సీక్వెల్ గురించి మనం వినం. సింగీతం రాజేంద్రప్రసాద్ హీరోగా తీసిన మేడమ్, బృందావనం జనం మెచ్చిన సినిమాలే.

*

సింగీతం శ్రీనివాసరావు మన దాసరి, కె. రాఘవేంద్రరావు, కోడి రామకృష్ణలకు మల్లే 100కి పైబడ్డ సినిమాలు తీయలేదు. కానీ ఆయన తన చాలా సినిమాలను మైలురాళ్లుగా నిలబెట్టారు. ఒక కొత్త దర్శకుడు ఆ మైలురాళ్లను చూసి వాటిలో ఒకటి రెండు దాటగలిగితే చాలు అనే స్థాయిలో ఆయన కృషి సాగింది.

సింగీతం మరణంతో ఒక గొప్ప మేధో దర్శకుడు తెలుగువారికి దూరమయ్యాడు. ఆయన తీసిన అమెరికా అబ్బాయిలో 'ఏ దేశమేగినా' పాట ఉంది. అందులో 'పొగడరా నీ తల్లి భూమి భారతిని' అనే పంక్తి ఉంది. సింగీతం కృషిని చూస్తే 'పొగడరా నీ తల్లి సినీ భారతిని' అంటూ తెలుగు సినిమాకు జేజేలు పలుకుతున్నట్టుగా ఉంటుంది.

ఆయనకు నూరు వీరతాళ్లు. *



సంగీత దర్శకునిగా...

ప్రసిద్ధ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వర రావుకు సింగీతం శ్రీనివాసరావు శిష్యుడు. *భాగ్యద లక్ష్మి బారమ్మ, సంయుక్త* అనే రెండు విజయవంతమైన కన్నడ చిత్రాలకు సింగీతం సంగీతం అందించారు.

ఏ ఫ్రూట్ కట్స్ ద నైఫ్

సింగీతం శ్రీనివాసరావు సృజనకు మరణం లేదు. ఆయన తుది శ్వాస విడిచేవరకూ కూడా సినిమాల కోసమే పని చేశారు. 'ఏ ఫ్రూట్ కట్స్ ద నైఫ్' అనే టైటిల్‌తో సింగీతం ఓ స్క్రిప్ట్‌పై వర్క్ చేశారు. సెప్టెంబరు 5న ఈ విషయాన్ని దర్శక–నిర్మాత నాగ్ అశ్విన్‌కు సింగీతం తెలిపారు. ఈ విషయాన్ని సింగీతం మరణ వార్త విన్న కొన్ని గంటలకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నాగ్ అశ్విన్ షేర్ చేశారు. దర్శకుడిగా సింగీతం చివరి సినిమా 'సింగ్ గీతం'కు నాగ్ అశ్విన్ నిర్మాత అన్న విషయం తెలిసిందే.



చింతామణి పసుపూడి వచ్చింది!

చిత్రమేంటంటే... మొన్నటిదాకా తెగ మొత్తేసిన వర్షాలు నిన్నటితో ఆగిపోయినియ్యి. పెద్ద వీధిలో దేవిని నిలబెట్టేసేరు చింతావారు. చాలా ఖర్చుపెట్టి ప్రోగ్రాములు జరిపించే వాళ్ల పందిట్లో ప్రతి ఏటా ఆ తెనాలి బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారి నాటకం వుండి తీరాల్సిందే.

చింతామణి, శ్రీకృష్ణతులాభారం, సతీసక్కుబాయి, ఇలాగ... మా ఊళ్లో ఎక్కువసార్లు ఆడిన నాటకం చింతామణి... నా జీవితంలో నేనెక్కువసార్లు చూసిన నాటకం ఆ చింతామణి.

❋

మళ్ళీ

పొలమారిన జ్ఞాపకాలు

ఊరి పెద్దవీధికి ఎడంపక్కన రాజేశ్వరస్వామి గుడి వుంటే కుడిపక్కన అర ఎకరం నేలలో చుట్టూ ప్రహారీ వుండి లోపల గోపాలస్వామి గుడి. లోపలి కెళ్లాలంటే ముఖద్వారం తెరుచుకుని కొంత దూరం నడిస్తే కనిపిస్తుందా గోపాలస్వామి గర్భగుడి. దాని చుట్టూరా ఖాళీగా వుంటుంది గాబట్టి డ్రామా ట్రూపులోళ్లందర్నీ అందులో పెడతారు.

శాస్త్రిగారి నాటకంతో నవరాత్రులు మొదలవుతున్నాయి గాబట్టి ఆవేళ మధ్యాహ్నమే ట్రూపుతోపాటు దిగిపోయిన ఆయన్ని చూడ్డానికి కోముట్ల చిన్నాగాడితో పాటు నేను కూడా పరుగెట్టుకుంటా వెళ్లేను. మూసేసున్న ఆ పెద్ద తలుపు లోపల గెడపెట్టేసేరు. దాంతో ఆ గుమ్మం పక్కనే పొడగాటి ఊచలున్న ఆ కిటికీ దగ్గరకి జేరి లోపలున్న శాస్త్రిగార్ని ఎవరో సినిమా యాక్టర్ని చూస్తున్నట్టు చూస్తున్నాను.

పంచె లాల్చీలో హార్మోనియం పెట్టి ముందు కూర్చున్న ఆ శాస్త్రిగారు వాళ్ల కళాకారులందర్నీ చుట్టూ కూర్చోబెట్టుకుని పద్యాలు పాడతా మధ్య మధ్యలో జోకు లేసి నవ్విస్తున్నారు. రాత్రయ్యింది.

మా వూరి జనం మొత్తం అక్కడే ఉన్నారు. ఒట్టి కాకీ నిక్కరు ఒంటినిండా ఎర్రకంకర దుమ్ముకొట్టుకు పోయున్న నేను స్టేజికి ముందు వరసలో తొక్కుడు హార్మోనియం మనిషి పక్కనే దొంతిరి కాళ్ల మీద కూర్చుని చూస్తున్నాను.

మొదలైన ఆ సతీ సక్కుబాయి నాటకం మాగొప్పగా రక్తికడతా నడుస్తుంది. అత్తకీ సక్కుబాయికీ మధ్య గొడవ. సీను మాంచి బిగ్గా సాగుతున్న టైములో ఆ అత్తగారి వేషం వేసే ఆవిడ కళ్లు తిరిగి పడిపోడంతో లైట్లార్పి డేరా వేసేసేరు.

కాసేపటికి మొదలైనా నాటకం అదేంటో ఆ అత్తగారు లేకుండానే చెకచెకా పరిగెడతా పూర్తయ్యింది.

చింతా నర్సిరెడ్డిగారి మేడ

అయిపోయేకా అందరూ ఇళ్లకెళ్తుంటే నేను మట్టుకు ఆ శాస్త్రిగారి ట్రూపులో అత్త వేషమేసినా ఆడమనిషికి ఏమయ్యిందో అని ఆ కిటికీ దగ్గరకెళ్లేను.

కమిటీ సభ్యులైన చింతా అప్పారెడ్డిగారు, చింతా హరిగారూ మాట్లాడుకుంటున్నారు. ఆ వేషమేసినావిడ శాస్త్రిగారి భార్య జయలక్ష్మి. మూడురోజుల్నించి జ్వర మంట ఆవిడకి.

ఆ తర్వాత మా ఏరియాలో ఎక్కడ శాస్త్రిగారి నాటకం ఆడినా అద్దె సైకిలేసుకుని వెళ్లిపోతా వుండేవోడ్ని. సత్యహరిశ్చంద్ర, అనార్కలి, తారాశశాంకమూ, రోషనార అలా అన్ని నాటకాలూ చూసేసేను.

ఒక ఏడాది పెద్ద పందిట్లో ఆ శాస్త్రిగారికి సంబం ధించిన ఒక ఇన్సిడెంటు చూసిన కొన్నాళ్లకి మద్రాసు వెళ్లిపోయేను.

డైరెక్టరైన తర్వాత జ్యోతిచిత్ర, సినీహెరాల్డ్, శివరంజని లాంటి పత్రికలకి ఇచ్చిన ఇంటర్వ్యూల్లో నాటకాల ప్రసక్తి వచ్చినప్పుడల్లా, "నా జీవితంలో నేను ఎక్కువసార్లు చూసింది బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారి నాటకాలు," అని చెప్పడంతోపాటు, "ఆ శాస్త్రిగారు ఎక్కడైనా కనపడితే చూద్దాం వారిని," అని కూడా అన్నాను.

*

మళ్లీ చాలా ఏళ్లు గడిచిపోయినియ్యి. ఫిలింనగర్‌లో ఆనంద్ సినీసర్వీస్ దగ్గరలో ఉన్న కేరెక్టర్ ఆర్టిస్ట్ బాలాజీ ఇంటిమీద సినిమా ఆఫీస్. రాజమండ్రీ చందన రమేష్ గారి పెట్టుబడితో (మేకప్) జయకృష్ణగారి ఆధ్వర్యంలో తియ్యబోయే ఆ సినిమాకి నేను డైరెక్టర్ని.

నా పాత సినిమాల్తో పోలిస్తే కాలనీలో మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ వుండటం తప్ప చాలా గమ్మత్తైన కథ. చాలా కారెక్టర్లున్న ఆ కథలో నాటకాల్లో ఆడవేషాలేసుకుని ఇప్పుడు పెద్దదైపోయిన ఒక కేరెక్టరు. అప్పుల వాడొచ్చి నప్పుడల్లా గెటప్ మార్చేస్తా వుంటాడు.

కథంతా విన్న జయకృష్ణగారు, "ఈ వేషానికి బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారైతే భలేగుంటది," అన్నారు.

చింతామణి గెటప్‌లో సుబ్రమణ్య శాస్త్రిగారు

కరెంట్ షాక్ కొట్టినట్టైంది నాకు. కొంచెం తేరు కున్నాకా, "చాలా మంచి సజెషనిచ్చేరు. అయితే ఈ కామెడీ కేరెక్టరు ఆ శాస్త్రిగార్లో పలుకుద్దా? ఇంకెవర్నన్నా అనుకుందాం," అన్నాను.

గట్టిగా నవ్వేసిన జయకృష్ణగారు, "పచ్చి విలన్ లుక్కుండే ఆనందమోహన్ కనకమాలక్ష్మీ రికార్డింగ్ డేన్స్ ట్రూపులో కామెడీ చేసేడు. లేడీస్ టైలర్‌లోవిలన్ వెంకటరత్నం వేషమేసిన ప్రదీప్‌శక్తి, ఏప్రిల్ 1 విడుదలలో జగన్నాథం బాబాయినంటా బోల్డు కామెడీ చేసేడు. ఈమధ్య తీసిన ఔను... వాళ్లిద్దరూ ఇష్టపడ్డారులో జీవా సంగతేంటీ?

అర్థమైన నేను, "ఆ శాస్త్రిగారు తెనాలిలో వుంటారు గదా?" అన్నాను.

"ఇక్కడే ఉంటున్నారిప్పుడు... మన సినిమాల్లో వాడిన మంచి మంచి చీరలు ఆయనకి గిఫ్ట్‌గా ఇచ్చినప్ప ట్నుంచీ మంచి ఫ్రెండైపోయేరు నాకు... ఎప్పుడెల్దాం మరీ?" అన్నారు.

*

కర్రి వీరరాఘవరెడ్డిగారిల్లు

టోలీచౌకీ దగ్గర పద్మనాభనగర్‌లో ఒక డాబా యింట్లో వుంటున్న ఆ బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారి దగ్గరకెళ్లేకా ఇప్పుడు పెద్దాడైపోయినాయన్ని అలా చూస్తున్నాను. ఆడవేషంలో ఆనాటి అందాలరాశిని అలా చూస్తానే వున్నాను.

నా చూపులేం అర్థంగాని ఆయన నవ్వుతా జయకృష్ణగారితో మాట్లాడి నావేపు తిరిగినప్పుడు పసలపూడిలో సక్కుబాయి ఆడినప్పటి ఆ ఇన్సిడెంటు గుర్తుచేస్తే, "ఏనాటి మాట... ఆ వేషమేసిన నా భార్య జయలక్ష్మి జ్వరమొచ్చి పడిపోలేదు. వేవిళ్లు. మా అబ్బాయి సాయి కడుపులో వున్నాడప్పుడు," అన్నారు.

"మీ అబ్బాయి సాయా?" అన్నారు జయకృష్ణ.

"అదేనండీ ఇప్పుడు డైలాగ్ రైటర్ బుర్రా సాయి మాధవ్."

"అవునా!!!" అన్న జయకృష్ణగారు వచ్చిన పని చెప్పేరు.

ఆయన చెయ్యాల్సిన కారెక్టర్ గురించి చెపితే మొత్తమంతా విని చాలా సంబరపడిపోతా, "ఈ వయసులో నా జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర ఇది అద్భుతంగా చేద్దాం," అన్నారు.

కాసేపయింది.

ఆయన్ని కుదిపేస్తా రకరకాల ప్రశ్నలేసేను.

నవ్వుతా సమాధానాలు చెపుతుంటే వింటన్నాం.

మామూలుగా స్త్రీ వేషం మగోడేస్తే ఇట్టే దొరికి పోతాడు. ఆ శాస్త్రిగారు ఆడవేషం వేస్తే మట్టుకి మగోడ్రా అని పోల్చుకోడం ఎవడి తరం కాదు.

ఆయన చీరకట్టు ఒక అద్భుతం అనాలి. ఒకసారి తెనాలిలో 'చింతామణి' నాటకం ఆడినప్పుడు, 'ఆయనంత అందంగా ఆడోళ్లెవరైనా చీర కట్టుకుంటే వారికి వెయ్యినూట పదహార్లు బహుమానం,' అని చాటింపు వేసేరంట. వెయ్యి నూటపదహార్లంటే ఆ రోజుల్లో చిన్న మొత్తం కాదుగదా? కానీ, ఏ ఆడమనిషీ ముందుకొచ్చే సాహసం చెయ్యలేదు. అదేంటంటే, 'ఆయనలాగ మేం కట్టుకోలేం,' అంటా తేల్చి చెప్పేసేరా ఆడోళ్లు.

వింటున్న నేను రెప్పార్పకుండా ఆయన్నే చూస్తుంటే, "రాత్రుళ్లు ఈ లేడీ గెటప్ వేసుకునే మీకు ట్రబు ల్సెప్పుడన్నా వచ్చినియ్యా సార్?" అన్నారు జయకృష్ణ.

"ఒకసారి అన్నవరం రైల్వేస్టేషన్‌కీ, ఆ ఊరికీ మధ్యలో వున్న గోపాలపట్నం అనే ఊరనుకుంటాను అక్కడో ఇన్సిడెంటు జరిగింది," అన్నారు శాస్త్రి.

"ఏం జరిగిందండీ?" అన్నారు జయకృష్ణ.

మొదలైన చింతామణి నాటకం జరుగుతుండగా బాగా తాగేసొచ్చిన నలుగురు కుర్రాళ్లు స్టేజికి దగ్గరగా జనం మధ్యలో కూర్చున్నారు.

స్టేజిమీద శాస్త్రిగారి అభినయం, అందం చూస్తున్న వాళ్లకి మతిపోతుంది. పాత్రలో ఇన్వాల్వయిపోయి చేస్తున్న ఆ చింతామణిని చూస్తున్న వాళ్లలో రకరకాల ఆలోచన్లు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాత్రికి ఈ చింతామణిని అనుభవించి తీరాల్సిందే అన్న నిర్ణయాని కొచ్చేసేరు.

స్టేజి మీద చిత్ర సుబ్బిశెట్టి, శ్రీహరి కాంబినేషన్ మొదలవడంతో కాస్త విరామం దొరికిన శాస్త్రి కాల కృత్యం తీర్చుకుందారని ఆ స్టేజి వెనక కాస్త దూరంగా వున్న ఆ పొలాలవేపు కదిలేరు. అది చూసిన కుర్రోళ్లు ఆయన్ని ఫాలో అవడం మొదలెట్టేరు.

అలా కొంత దూరమెళ్లేకా ఫాలో అవుతున్న అల్లరి మూక శాస్త్రి మీద విరుచుకుపడిపోయి ఆయన్నెత్తుకుని ఆ పొలాల్లోపలి బోరింగ్ షెడ్డులోకి తీసుకుపోతున్నారు. 'ఆగండ్రా నేను మగాడ్ని,' అనా శాస్త్రి అరుస్తున్నా వినడం లేదాళ్లు.

ఆ షెడ్లోకి తీసుకెళ్లిపోయి బట్టలు లాగేసిన వాళ్లకి జాకెట్ లోపల గుండ్రటి స్పాంజీలూ బయటపడ్డంతో మతోయింది. తాగింది మొత్తం దిగిపోయింది.

అదంతా విన్న జయకృష్ణ, "మీరంత అందంగా తయారైతే ఆళ్లేంటీ, ఎవరు మోసపోరండీ?... మీకు చాలా బిరుదులొచ్చినియ్యి గదాండీ?" అన్నారు.

శాస్త్రి అభినయానికి ముగ్ధులైన విశ్వనాథ సత్యనారాయణ, 'నాట్యాచార్య' బిరుదుతో సత్కరించారు. కొండవీటి వెంకటకవి, 'నాట్యమయూరి' అన్నారు. 'నాట్యకళాప్రపూర్ణ', 'అభినయం', 'విశారద', 'కళారత్న'– ఇలా అందుకోని బిరుదుల్లేవు. ప్రేక్షక దేవుళ్లయితే 'అభినయ సరస్వతి' అంటా దణ్ణమెట్టారు.

"అవమానాలు కూడా జరిగుంటాయే?"

ఇది 1980నాటి ముచ్చట. ప్రసిద్ధ నటి భానుమతీ రామకృష్ణ భరణీ పిక్చర్స్ బ్యానర్ మీద భక్తధృవ మార్కండేయ సినిమా మొదలెట్టబోతున్నారు. అందులో పాత్రధారులంతా పదేళ్లలోపు పిల్లలే. ఆడిషన్స్ జరుగుతున్నాయి.

ఆ సినిమాలో తన కొడుకుతో వేషం వేయించాలని (ఇవాళ మార్కెట్లో ఉన్న మాటల రచయిత బుర్రా సాయి మాధవ్) భార్యతో పాటు భానుమతిగారింటి కెళ్లేరు.

తననెవరో కలవడానికొచ్చేరని పనోడు చెపితే హాల్లోకొచ్చిన భానుమతిగార్ని చూసిన దంపతులిద్దరూ లేచి చేతులెత్తి నమస్కరించేరు.

కనీసం కూర్చోమని కూడా అనకుండా, "ఎవరూ?" అన్నారు.

"అమ్మా! నా పేరు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి. స్టేజి మీద ఆడవేషాలు వేస్తాను. ఈమె నా భార్య జయలక్ష్మి," అన్నారు.

ఇంకో మాటకి సందివ్వకుండా ఆమెని చూసినా భానుమతిగారు, "నువ్వు మగ వేషాలేస్తావా?" అన్నారు వెటకారంగా.

శాస్త్రిగారి అహం దెబ్బతింది.

"సాక్షాత్ శారదా స్వరూపులూ... సాటి కళాకారులైన మిమ్మల్ని ఒకసారి చూద్దామనొచ్చేం. చూసేం... చాలు ఇక శలవ్," అనేసి భార్యాబిడ్డతోపాటు బయటి కొచ్చేసేరు.

1971... ఇదే మద్రాసులో ఇంకో మర్చిపోలేని అనుభవం. త్యాగరాయనగర్‌లో ఉన్న వాణీమహల్లో చింతామణి టికెట్ నాటకం ఏర్పాటుచేసేరు. ప్రచారం కూడా ఘనంగానే జరిగింది.

కొంగర జగ్గయ్యగారంటే చాలా అభిమానం అయిన శాస్త్రిగారు ఇన్విటేషన్ తీసుకుని సతీసమేతంగా వారింటికెళ్లేరు.

హాల్లో కూర్చున్న ఈ దంపతుల దగ్గరకొచ్చిన జగ్గయ్యగార్ని చూడగానే లేచి నమస్కారం చేస్తూ తనని పరిచయం చేసుకున్న శాస్త్రి క్లుప్తంగా నాటకం విషయం చెపితే అనీజీగా విని అయిష్టంగా చూసిన జగ్గయ్య, "నాటకాలంటే నాకంత ఇంట్రెస్ట్ లేదండీ. పైగా తీరిక కూడా లేదు. క్షమించాలి రాలేను," అంటా ముఖం మీదే చెప్పేసేరు.

చివుక్కుమంది శాస్త్రిగారి మనసు. ఆయన రానన్నందుకు కాదు. రంగస్థలంనించొచ్చినాయనిలా మాటాడి నందుకు.

లోపలికెళ్లిపోతా వెనక్కి తిరిగిన జగ్గయ్య, "నాటకం ఎక్కడా అన్నారు?" అనడిగితే వాణీమహలని చెప్పేరు శాస్త్రి.

"సరే... నాకావేళ అటెళ్లే పనుంది. దారే కాబట్టి కాసేపు కూర్చుని వెళ్తాను," అనేసి లోపలికెళ్లిపోయేరు. చెప్పినట్టే ప్రోగ్రామ్ టైముకొచ్చిన జగ్గయ్య తనకి కేటాయించిన సీట్లో కూర్చున్నారు.

తెల్లని చీర, రవికతో విరబోసుకున్న కురులని సవరించుకుంటా ఒడిలోని వీణని మీటుతా వయ్యారంగా ఆ రంగస్థలం మీద సాక్షాత్కరించిన శాస్త్రిగారిని చూసిన జగ్గయ్య ఒక అద్భుతాన్ని చూసినంత ఇదయ్యేరు.

దేవాలయం సీన్‌తో మొదలైన నాటకం గంటల తరబడి నడుస్తానే వుంటే కాస్సేపుండి వెళ్తానన్న జగ్గయ్య మరి కదల్లేదు.

అభినయ రసాధిదేవత బుర్రా సుబ్రమణ్యశాస్త్రి కళాకౌశలానికి ముగ్ధుడైపోయిన ఆ కళావాచస్పతి ఆ నాటకం ఆద్యంతం చూసేక ఆనందం పట్టలేక గ్రీన్ రూమ్‌లోకెళ్లి శాస్త్రిగార్ని అమాంతంగా కౌగలించేసుకుని, "నాటకం నించొచ్చినవాణ్ని. తల్లిలాంటి నాటకాన్ని తక్కువ చేసి మాటాడినందుకు సిగ్గుపడ్తున్నాను... మీరు సాక్షాత్ నటరాజమూర్తి. మాలాంటి సాధారణ నటులకి సాధ్యం కాని నటనాకౌశలం మీది..." అంటా ప్రశంసలతో ముంచెత్తడమే గాకుండా ఇంటికి ఆహ్వానించి ఘనంగా సత్కరించేకా, చాలా ఖరీదైన వెండివీణ బహుమానంగా ఇచ్చేరు.

తన అభిమాన నటుడు ఇలా గొప్పగా మెచ్చుకోవ డంతో పొంగిపోయిన శాస్త్రి, తిరిగి వాళ్ల తెనాలి వచ్చేరు.

ఆయన చేతిలో ఆ వెండివీణ లేకపోవడంతో, "ఎక్కడ అది?" అన్నారు భార్య జయలక్ష్మి, "ఎక్కడా?..." అనుకుంటా గుర్తుచేసుకున్న శాస్త్రి... "ఆ జ్ఞాపికని రైల్లో మర్చిపోయినట్టున్నాను. జ్ఞాపకాన్ని మట్టుకు మనసులో దాచుకున్నాను," అన్నారు.

బుర్రాగారి జీవితంలో అత్యంత బాధాకరమైన సంఘటన ఒకటుంది.

మహాకళాకారుడిగా ప్రేక్షకుల నీరాజనాలందుకున్న శాస్త్రిగారి వైభవం మసకబారేకా అడపాదడపా మాత్రమే నాటకాలాడుతుండేవారు. లేకపోతే కొత్త ఆర్టిస్టుల్ని తయారుచేస్తా నాటకాలు డైరెక్ట్ చేస్తా ఉండేవారు.

ఆ టైములో శాస్త్రిగార్ని కల్సిన ఒక సీనియర్ నటుడు ఆయన్ని తన నాటకంలో బుక్ చెయ్యాలను కున్నాడు తప్ప అడ్వాన్స్ ఇయ్యలేదు.

తాగుబోతైన ఆ నటుడి మాటల్లో ఎంతవరకూ నిజముందో అర్థంగాని శాస్త్రి ఆ నాటకానికి అటెండవ్వక పోడంతో అక్కడతని నాటకం ఆగిపోయింది. దాంతో శాస్త్రిగారి మీద పగబట్టేడా నటుడు.

తర్వాతొకరోజు నాటకం ఉండటంతో ఆ నటుడి ఊళ్లోకొచ్చిన శాస్త్రిగార్ని అందరిముందూ నిలదీసేడు. అనరాని మాటలన్నాడు. నీవల్ల బోల్డు నష్టపోయాను. అదంతా కడితేగానీ కదల్నివ్వను అంటా చెట్టుక్కట్టేసేడు.

అదంతా చూస్తున్న ఊరి జనం కల్పించుకోడంతో బయటపడ్డారు శాస్త్రి.

ఇది జరిగిన కొన్నాళ్లకి అతనితో కలిసి నటించా ల్సొస్తే ఏం జరగనట్టే వెళ్లి నటించిన శాస్త్రిలో గొప్పదనం చూసి క్షమించమన్నాడా నటుడు.

నవ్వేసిన శాస్త్రి అతని భుజమ్మీద చెయ్యేసేరు.

జయకృష్ణగారడుగుతుంటే సమాధానాలు చెపుతున్న శాస్త్రిగారు, "అలా నన్నే చూస్తారేంటీ మీరేం మాటాడ్రా?" అన్నారు.

నవ్వేసిన నేను, "చాలా చెప్తున్నారుగానీ మా వూళ్లో జరిగిన ఒక ఇన్సిడెంటు గురించి చెప్పడంలేదు," అన్నాను.

"ఏంటదీ?" అని శాస్త్రిగారడుగుతుంటే మధ్యలో కొచ్చిన జయకృష్ణగారు, "గుర్తుంటే ఆ ఇన్సిడెంటేదో మీరు చెప్పండి," అన్నారు.

చెప్పడం మొదలెట్టేను నేను.



శాస్త్రిగారు, ఆయన భార్య జయలక్ష్మి

పసలపూడి చిన్నదేవీ సెంటర్లో ఎన్టీవోడి గులేబకావళి కథ సినిమా వేస్తున్నారని కుందేటి వెంకన్నతో ఊరంతా టముకు వేయించడంతో ఈ చింతావోరి పందిట్లో జనమంతా ఆ చిన్నదేవీ సెంటర్ పందిట్లోకెళ్లి పోతున్నారు.

అదంతా చూస్తున్న కర్రి కృష్ణారెడ్డిగారు అప్పారెడ్డిగారి దగ్గరకొచ్చి, "ఎప్పుడూలేంది ఇదేంటీ?" అనేటప్పటికి ఆయన భుజమ్మీద చెయ్యేసినా అప్పారెడ్డి, "మనమేం ఇదవ్వక్కర్లేదు. ఇయ్యాల మన పందిట్లో మన రాష్ట్రంలోనే మాగొప్పోడైన బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారి నాటకం. చూస్తుండు జనాలెలాగొచ్చిపడతారో... ఇదిగో కృష్ణా... మనూరి జనమేగాదు పొరుగూళ్లనించి కూడా సవ్వారీబళ్ల మీద దిగిపోతారు జనం... చూస్తుండు," అంటా నవ్వేరు.

గోపాలస్వామి గుళ్లోపలి శాస్త్రిగారి ట్రూపులో మేకప్పులవుతున్న నటీనటుల్లో చిన్న టెన్షన్ మొదలైంది. భవానీశంకరం వేషమేసే మోహన్రావు డ్రామా టైముకొచ్చేస్తానని చెప్పేడుగానీ ఇంకా రాలేదు. ఇంకోపక్కనించి చూస్తుంటే టైమయిపోతుంది.

ఇప్పుడెలాగా అంటా తెగ ఆలోచిస్తున్న శాస్త్రిగారి దృష్టి డ్రెస్సర్ కోటయ్యమీద పడింది.

చూడ్డానికి బానే వుండే కోటయ్య మేకప్ వేస్తే ఇంకా బాగుంటాడు. ఇంకాలోచించడం మానేసిన శాస్త్రి ఆ కోటయ్యని కూర్చోబెట్టి ప్యాన్కేక్తో నామం పెట్టేసేరు.

అర్థంగాని కోటయ్య ఏంటంటే చెప్పేరు.

అదిరిపోయినా డ్రెస్సర్ కోటయ్య, "ఒక్క ముక్క డైలాగు రాదు నాకు. నేను భవానీ ఏంటండి బాబూ?"

అంటా వణికిపోతుంటే అదేం పట్టించుకోని శాస్త్రి భవానీగా రెడీ చేసేసేరు కోటయ్యని.

"స్టేజ్ మీద నేనేం మాటాడాలి?" అని వణికి పోతున్నా కోటయ్య అడుగుతుంటే,

"అంతేగదా మరీ..." అన్న డైలాగ్ మట్టుకి నేర్పేరు శాస్త్రి,

అదే ముక్క అనుకుంటా స్టేజ్ మీదకి ఎంటర య్యేడు కోటయ్య. భవానీశంకరం డైలాగులు కూడా చింతామణి డైలాగులుగా మార్చేసి,

"ఈరోజు చక్కగా పూర్తిగా ముస్తాబయినావు ఏమిటి కథ? అనేగా మీ చూపులోని అంతర్యం..." అనగానే!

"అంతే గదా మరీ..." అనేసేడు కోటయ్య.

"కొత్త బేరం తగిలిందిలేండి?"

"అంతేగదా మరీ?" చివరికా భవానీశంకరం పద్యాల్ని కూడా డైలాగులుగా మార్చేసేరు.

"తాతలనాటి క్షేత్రములెల్ల తెగనమ్మి దోసిళ్లతో తెచ్చిపోశాననేగా మీరంటున్నదీ? తల్లిదండ్రుల ఇల్లు దాయాదులకి విక్రయించి మిమ్మల్ని వస్తువులు ఎవరు చేయించమన్నారండీ?" అని శాస్త్రిగారే భవానీ పోర్షన్ కూడా చదివేస్తుంటే ఈ నాటకం తెల్సినోళ్లంతా ముక్కుమీద వేలేసుకుని చూస్తున్నారు. కాళ్లకూరి వారి చింతామణి వింతగా కనిపిస్తుందాళ్లకి.

కొందరు ఈ ప్రక్రియని కాస్త ఎంజాయ్ చేస్తున్నా, మిగతావాళ్లకి మట్టుకి చెప్పలేనంత కోపం వచ్చేయడంతో ఆ జనం చిన్నదేవి పందిట్లో సినిమా కెళ్లిపోతుంటే, ఈ చింతావారి పెద్ద పందిరి ఖాళీ అయిపోతుంది. 'నాటకం ఆపండి,' అంటా పెద్ద అరుపు. స్టేజ్ మీదున్న శాస్త్రి గారితోపాటు నటీనటులంతా స్టన్నయిపోయేరు.

శాస్త్రిగారి దగ్గరకొచ్చేసిన చింతా అప్పారెడ్డిగారు, "ప్రతీ ఏటా మా సొంత బంధువుల్లా మిమ్మల్ని పిలుచు కుంటున్నాం. అలాంటి మీరు చెయ్యాల్సిన పనేనా ఇది?" అన్నారు.

"కాళ్లకూరివారి చింతామణా ఇది?" అన్నారు చింతా కృష్ణగారు.

చాలా విసురుగా అక్కడికొచ్చేసినా కర్రి కృష్ణారెడ్డి, "వీడా భవానీశంకరుడు... మేంగానీ పెనికేరు పిచ్చా స్పటల్నుంచొచ్చేమనుకుంటున్నారా? చూడండి జనం అవతల పందిట్లోకెలాగెల్లిపోతన్నారో," అంటా అరిచేరు.

"చాల్చాలండి... స్టేజి ఖాళీ చేసెల్లండి. డబ్బులు దమ్మిడీ ఇవ్వం," అంటా హరిగారరుస్తుంటే హడిలి పోయేరా డ్రామా ట్రూపోళ్లు.

అందర్నీ సముదాయిస్తా ఆ పందిరి పెద్దల మధ్యలోకొచ్చిన శాస్త్రిగారు, "మాది పొరపాటే. మాలో ఒక కళాకారుడు రాకపోడం వల్ల ప్రదర్శన ఆగకుండా చేద్దామనే ప్రయత్నంలో ఇలా చేసేను తప్ప దైవ సమానులైన ప్రేక్షకదేవుళ్లని అవమానించాలని కాదు," అన్నారు.

"సరే ఇప్పుడే మంటారండీ?" అన్నారు అప్పారెడ్డి.

"తప్పుని సవరించుకునే అవకాశం నాకు కల్పిం చండి," అన్నారు.

"జనమంతా అవతల పందిట్లోకెల్లిపోయి ఖాళీ అయిపోయిన ఈ పందిట్లో ఇప్పుడేం సవరించుకుం టారు?" అన్నారు కర్రి కృష్ణ.

"నాకు చేతనైంది చేస్తాను. నచ్చితేనే మాకు డబ్బులివ్వండి."

నవ్వేసిన కృష్ణగారు, "నచ్చితేనే డబ్బులివ్వండి అంటున్నారుగదా ఎలాగా నచ్చదు మాకు," అనేసి కూర్చున్నారు.

అదే చింతామణి వేషధారణతో చిడతలు పట్టుకుని హరికథ ప్రారంభించిన శాస్త్రిగారు, కాళ్లకూరివారి నాటకాన్ని క్షణాల్లో హరికథగా మార్చేసేరు.

అన్ని పాత్రలూ ఆయనే అయిపోయేరు. శాస్త్రిగారే చింతామణి, శాస్త్రిగారే శ్రీహరి, శాస్త్రిగారే భవానీ శంకరుడు, శాస్త్రిగారే బిల్వమంగళుడు, శాస్త్రిగారే రాధ, శాస్త్రిగారే దామో దరుడు, శాస్త్రిగారే కృష్ణుడు.

యవనికపై మహాద్భుతం ఒకటి ఆవిష్కృతమైంది. ఆ చిన్నపందిట్లోకెళ్లిపోయిన జనాలు పొలోమంటా తిరిగొచ్చేస్తుంటే నిమిషాల్లో పదిరెట్ల జనాల్తో నిండి పోయిందీ పెద్ద పందిరి.

వేదిక మీద ఒక మహాకళాకారుడి విశ్వరూపం విచ్చులవిడికాంతులతో నిండిపోతుంటే మా జనమంతా బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారికి సాష్టాంగపడిపోయేరు.

❋

హైదరాబాద్ రవీంద్రభారతిలో 'ఆంధ్రకేసరి' నాటకం. ప్రకాశం పంతులుగా చాట్ల శ్రీరాములు గారయితే, ఆయన తల్లి వేషం సుబ్రమణ్యశాస్త్రిగారు. మహానుభావులు నటిస్తున్న నాటకమవడం వల్ల జనాల్తో కిక్కిరిసి పోయుందా హాలు.

నాటకం మొదలైంది. హాలంతా నిండిపోయినా జనం నిశ్శబ్దంలో లీనమై చూస్తున్నారు. పాత్రలు చేసే వాళ్లంతా వాళ్ల పాత్రల్లో లీనమైపోతున్నారు.

గతకాలంలో చేసినవాటికంటే చాలా భిన్నమైన తొంభయ్యేళ్ల విధవపాత్రలో విలీనమై, సంలీనమైపోతున్న శాస్త్రిగారు నటిస్తున్నట్టు లేదు ప్రవర్తిస్తున్నట్టుంది.

ఇంతలో... ఊహించని పరిణామం స్టేజీమీద...

కథరీత్యా పక్షవాతంతో పడిపోవాలి ఆ పంతులు గారి అమ్మగారు. నిజంగా పక్షవాతం వచ్చేసిందా శాస్త్రి గారికీ!!! అన్నంత అనుమానమొచ్చేలాగ ఎడమ చేతినీ ఎడమకాలినీ తిప్పేసి, ముఖాన్ని మొత్తం వంకరా, కళ్లు పరమ పెద్దవి చేసేసి ఒకటే ఒణికిపోతున్నారు.

చూస్తున్న జనాల్లో వణుకు, ఆందోళన మొదలైంది. ఆయనకి నిజంగానే పక్షవాత మొచ్చేసిందని తెగ ఇదై పోతున్నారు.

అలా అవుతా మంచంమీద పడిపోడంతో బేలెన్స్ తప్పినా మంచం పల్టీకొట్టింది. దాంతో కింద పడిపోయేరు శాస్త్రి. ఇలాంటి పరిస్థితిలో ఇంకో నటుడైతే లేచి కుంటు కుంటూ తెర వెనక్కి వెళ్లిపోడమో, లైట్లార్పమంటా అరవడమో చేస్తారు.

ఇక్కడ రివర్సు. ఆ దెబ్బెయ్యేళ్ల శాస్త్రిగారలా చెయ్యలేదు. తగిలిన కముకుదెబ్బల్ని లెక్కచెయ్యలేదు. పాత్రని రక్తికట్టించడం కోసం ఆయన అవస్థలాయన పడ్తుంటే మతులోయినట్టు చూస్తున్నారు. జనాలు.

అద్భుతంగా రక్తికట్టినా క్లైమాక్స్ సీను పూర్తవడంతో తెరపడింది.

లేచిన జనం నాటకంతోపాటు తల్లి పాత్ర గురించి మాటాడుకుంటూ బయటికొస్తుంటే కొందరు గ్రీన్ రూమ్‌లో కెళ్తున్నారు.

అంతా వెళ్లిపోయేకా రక్తమొస్తున్న ఒక దెబ్బకి టించరు ముంచిన దూది రాసుకుంటా నన్ను చూసేరు శాస్త్రిగారు.

ఈ ప్రదర్శన గురించి మాటాడ్డం అయ్యేకా, "నా ఆశలన్నీ సినిమాలో మీరిచ్చిన గమ్మత్తైన ఆ వేషం మీదున్నై. ఆ వేషాన్ని చాలా అద్భుతం చేద్దాం. ఈ వయసులో కొత్త బుర్రాని చూపిద్దాం జనానికి. నా నట జీవితంలో ఈ చివరిదశ వేరు అనిపించేలా చేద్దాం. మళ్లీ నా శుక్ర మహర్దశ మొదలవుతుందనుకుంటున్నాను..." అంటా ఆవేశంగా మాట్లాడేస్తుంటే, 'లేదండీ ఆ సినిమా ఆగిపోయింది. ఇంకెప్పటికీ తియ్యరు దాన్ని,' అన్న మాట ఎలా చెప్పాలా అని అవస్థ పడ్తున్నాన్నేను. ❋

జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

అమ్మ వారి జాతర

అమ్మవారిపండగంటే అందరికీ సందడే! తల్లి జాతరంటే... ఆనందాలకు కొదవా? జాతర నాలుగు రోజుల పాటు జరుగుతుంది. మొదటిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రెండవరోజు తొలేళ్ల సంబరం ఉంటుంది. మూడవరోజు సిరిమానోత్సవం నిర్వహించి, భారీ ఊరేగింపుతో ఘటాలను అమ్మవారి ఆలయాలకు తరలిస్తారు. నాలుగవరోజు అనుపోత్సవం జరుగుతుంది.

ఈ నాలుగురోజులూ తిరునాళ్లే తిరునాళ్లు. పిల్లలకీ, పెద్దలకీ వేడుకలే వేడుకలు.

సరదా అంతా సిరిమానోత్సవం నాడే! ఆరోజు నాగినీనృత్యాలు చేస్తారు. పులివేషాలు వేస్తారు. ఉపారాలు తీస్తారు. బూర్లు, పులిహోరా అమ్మమ్మ చేస్తుందీ... వాటి రుచే వేరు. బూరెలు తింటూ పులివేషాలను చూడడం అంటే పెట్టి పుట్టాలి. తాతయ్య పులివేషం వేస్తారు. డిప్యూటీ తాశీల్దారయినా సిగ్గుపడరాయన. పులివేషం కట్టి, డప్పుల కనుగుణంగా ఆయన గెంతుతుంటే చూడాలీ... కనులపండుగే!

పిల్లలు లేకపోతే తాతయ్యా వాళ్లమ్మగారు, తల్లికి మొక్కుకుందట! ఒక్క మగనలుసుని ప్రసాదిస్తే, వాడు జీవితాంతం నీ జాతరలో పులివేషం కడతాడందిట! అన్న ప్రకారం తాతయ్య పుడితే ఆయనతో పులివేషం వేయిస్తూ వచ్చిందట! ఏ హోదాలో ఉన్నా, ఏ ఊరిలో ఉన్నా అమ్మవారి పండగకి తప్పనిసరిగా తాతయ్య అగ్రహారానికి రావాల్సిందే! పులివేషం వేయాల్సిందే! అరవైయేళ్ల వయసులో కూడా తాతయ్య పులివేషం కట్టారు.

నిన్న తొలేళ్ల సంబరం ముగిసింది. ఇవాళ సిరిమానోత్సవం. పొద్దున నాలుగుగంటలకే మేలుకున్నారు తాతయ్య. కాలకృత్యాలు తీర్చుకున్నారు. నుదుటన పెద్ద బొట్టు పెట్టుకుని, రాత్రి పూజారిగారు వేసిన శ్రీచక్రం ముందు కూర్చుని కళ్లు మూసుకున్నారు. అమ్మమ్మ లలితా సహస్రనామాలు చదువుతోంటే... వింటూ ఆయన ధ్యానంలో మునిగిపోయారు. ఉదయం పదిగంటల వరకూ ధ్యానంలోనే ఉన్నారు తాతయ్య. అప్పుడు డప్పులు వినవచ్చాయి. పిల్లలంతా దేవిడీ బయటకి పరిగెత్తి వచ్చి చూస్తే... డప్పులు వాయిస్తూ, తెల్లటి గుర్రాన్ని వెంట తీసుకుని వచ్చారు ఉత్సవ పెద్దలు.

'అయ్యవారు రావాలి! అమ్మవారు పిలుస్తున్నారు,' అన్నారు. వచ్చారు తాతయ్య. వచ్చి, గుర్రానికి నమస్కరించారు. తన తలని దాని తలకి తాటించారు.

దాని చెవిలో మంత్రం ఏదో ఉచ్చరించారు. ఉచ్చరించి, అధిరోహించారు దాన్ని. తాతయ్య గుర్రం ఎక్కడం ఏమిటి? అమ్మమ్మ దోసిళ్లతో పువ్వులు ఆయనమీద వెదజల్లింది. పూలవాన కురిపించింది. ఆ వానలో తాతయ్య పులివేషం వేసేందుకు ఆలయానికి వెళ్లి పోయారు. పిల్లలం మేము ఆయన వెంట పరిగెడితే... మనం భోజనాలు చేసి వెళ్దాం! రండి రండి అన్నది అమ్మమ్మ, కూడా మమ్మల్ని దేవిడీలోనికి తోడుకుని పోయింది.

అమ్మమ్మకి అయిదుగురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు... మొత్తం ఏడుగురు సంతానం. పన్నెండు మంది మనవలూ, మనవరాళ్లూ. ఇకపోతే వచ్చీపోయే బంధుజనం. వెరసి పాతిక ముప్పయిమంది పైబడే ఉండేవారు దేవిడీలో. పండక్కి దేవిడీ అంతా కళకళ లాడేది. గ్రామదేవతలకి ఉపారాలు తీయనిచ్చేవారుకాదు పిల్లలు. విస్తరిలోని బూరెలు ఎత్తుకు పోయేవారు. తప్పమ్మా అని హెచ్చరించినా వినిపించుకునేవారు కాదు. దాంతో దేవుడిగది తలుపులు మూసి మరీ దేవతలకు ఉపారాలు తీసేది అమ్మమ్మ.

భోజనాలు ముగించి, అంతా ముస్తాబయ్యేసరికి సాయంత్రం అయిదయ్యేది. అప్పుడు అమ్మవారి ఆలయానికి చేరుకునేవాళ్లం. అక్కడ తాతయ్య పులిడాన్స్ చూసేవాళ్లం. పసుపురంగు శరీరం, దాని మీద చారలూ... అచ్చు పులిలా ఉండేవారు తాతయ్య. వాయిద్యాల కనుగుణంగా కళ్లూ, కాళ్లూ, చేతులూ కదిపేవారు. తాతయ్య తల ఊచుతుంటే... బలేగా ఉండేది. పులులన్నీ సిరిమానుకి ముందుండేవి. పులులు కదులుతూ ఉంటేనే సిరిమాను కదిలేది. అందుకని పులుల్ని పదండి పదండంటూ దండాలు పెట్టి మరీ ముందుకు కదలనిచ్చేవారు నిర్వాహకులు. పులులకి పోటీగా ఉండేది నాగినీ డాన్స్. ఆ బృందాన్ని బొబ్బిలి నుండి రప్పించేవారు. అయితే పులులు పులులే! పాములు పాములే అనిపించేది. తాతయ్య పులి బృందానికే జేజేలు పలికేవారంతా.

పులిడాన్స్ చేస్తున్న తాతయ్యనిచూసి, మేమంతా తాతయ్యా తాతయ్యా అని పిలిచేవారం. వినిపించుకునే వారు కాదాయన. మరచెంబులో పానకాన్ని తెచ్చేది అమ్మమ్మ. తాతయ్య తనని చూసినప్పుడల్లా పానకంలో నిమ్మకాయని పిండి ఓ గ్లాసుడిచ్చేది. తాగి, రెచ్చిపోయే వారు తాతయ్య.

రాజుగారి కోటకి ఘటాలు రాత్రి ఎనిమిదింటికి చేరుకునేవి. రాజుగారి తొలి పూజలు అందుకునేవక్కడ. పూజలందుకుని తిరుగుప్రయాణం అయ్యేవి. ఏ రాత్రి పదింటికో, పదకొండుకో ఆలయానికి చేరుకునేవి. వేషం అంతా తీసుకుని తాతయ్య ఇంటికొచ్చేసరికి అర్ధరాత్రి అయ్యేది. అంతవరకూ మెతుకు ముట్టని తాతయ్య, అప్పుడు తినేవారూ... విస్తరిమీద పులిలాగానే విజృం భించేవారు. కడుపునిండా తిని, వాకిట్లో పడుకుంటే... పిల్లలం అంతా పోటీలుపడి ఆయన కాళ్లొత్తేవాళ్లం. చిత్రంగా చినుకులు పడేవప్పుడు. చినుకులు చినుకు లంటూ మేమంతా వసారాలోనికి పరిగెత్తుకొచ్చినా, తాతయ్య వచ్చేవారుకాదు. తడుస్తూనే నిద్రపోయేవారు. తాతయ్యని పిలవమని అమ్మమ్మకి చెబితే...

'చల్లబడాలిరా! తాపం అంతా చల్లబడాలి! అందుకే అమ్మ వర్షం కురిపిస్తోంది. బిడ్డని ఎలా చూసు కోవాలో ఆ తల్లికి తెలు,'సంటూ కురుస్తున్న వర్షానికీ, ఆకాశానికీ అమ్మమ్మ నమస్కరించేది.

అలసిపోయినా, అర్ధరాత్రి దాటినా పిల్లలం పండగరోజు పడుకునేవాళ్లంకాదు. గోలచేస్తూ, తాతయ్యని అనుకరిస్తూ పులిడాన్స్ చేసేవాళ్లం. మమ్మల్ని చూసి అమ్మమ్మ మురిసిపోయేది. అప్పుడు అమ్మమ్మ కళ్లలోనేకాదు, ఆమె గుండెలనిండా పూలతోటలు విరబూసేవి.

శ్రీ అట్లూరి & జలపతి

హీరో కాదు, కథే హీరో

సినిమా రంగంలో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ జోరుగా సాగుతోంది. ఒకప్పుడు హీరోల ఇమేజ్, వారి మాస్ అప్పీల్, బాక్సాఫీస్ రికార్డుల చుట్టూనే కథలు తిరిగేవి. కానీ కాలం మారుతున్నకొద్దీ చిత్ర పరిశ్రమలో ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయింది. కుర్ర హీరోల నుంచి దశాబ్దాల అనుభవమున్న సీనియర్ నటుల వరకు అందరూ ఇప్పుడు తమ స్టార్‌డమ్‌ని పక్కన పెడుతున్నారు. కేవలం కథలకే పెద్దపీట వేస్తూ సరికొత్త ప్రయోగానికి తెరలేపారు. ఇమేజ్ అనేది కేవలం సినిమాకు ఓ అదనపు ఆకర్షణ మాత్రమేనని, అసలైన హీరో మాత్రం కథేనని అందరూ బలంగా నమ్ముతున్నారిప్పుడు.

ఇదే కోవలో రణబాలి సినిమా విషయానికి వస్తే, విజయ్ దేవరకొండ తన ఆలోచనావిధానంలో స్పష్టత ఇస్తున్నాడు. తనకున్న క్రేజ్, స్టార్‌డమ్‌ని నమ్ముకుని ఈ సినిమాను చూడవద్దని ఆయన కోరుతున్నాడు. కేవలం ఒక అద్భుతమైన కథగా మాత్రమే ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆస్వాదించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నాడు.

విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఈ సినిమా ఒక మైలురాయిగా నిలవబోతోంది. తన ఇమేజ్ బ్రేక్ చేసుకుని, పూర్తిగా పాత్రలో లీనమై నటించడానికి ఆయన ఈ ప్రాజెక్ట్‌ను ఎంచుకున్నాడు. కథ డిమాండ్ మేరకు తన మేకోవర్‌ని పూర్తిగా మార్చుకున్నాడు. కేవలం అభిమానులను అలరించడమే కాకుండా, ఒక నటుడిగా తన పరిధిని విస్తరించుకోవడానికి ఆయన ఈ విభిన్న కథాంశాన్ని ఎంచుకోవడం విశేషం. దీని కోసం అతడు రాయలసీమ యాస నేర్చుకోవడమే కాదు, గుర్రపుస్వారీ, కత్తియుద్ధం లాంటి మరిన్ని అంశాల్లో శిక్షణ తీసుకున్నాడు.

ఇక బాలీవుడ్ అగ్ర హీరో రణబీర్ కపూర్ కూడా ఇదే బాటలో నడుస్తున్నాడు. రామాయణం వంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రంలో నటిస్తున్న ఆయన, తన స్టార్ ఇమేజ్‌ని పూర్తిగా పక్కన పెట్టాడు. తెరపై తనను తాను రణబీర్ కపూర్‌లా కాకుండా, కేవలం ఆ ఇతిహాసంలోని రాముడి పాత్రధారిగా మాత్రమే చూడాలని కోరుతున్నాడు. ఆ పాత్ర పవిత్రతను, గాంభీర్యాన్ని కాపాడటానికి ఆయన ఎంతో శ్రమిస్తున్నాడు.

రాముడి పాత్రలో ఒదిగిపోవడానికి రణబీర్ కపూర్ పడుతున్న తపన తెరపై స్పష్టంగా కనిపించ నుంది. తన శరీరాకృతిని, నటనను ఆ పాత్రకు తగ్గట్టుగా మలచుకోవడానికి ఆయన ఎంతో కఠోర సాధన చేశాడు. బాక్సాఫీస్ లెక్కల కంటే రామతత్వాన్ని, శాంత స్వభావాన్ని అర్థం చేసుకోవడానికే ఆయన ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు. ఈ తరహా పౌరాణిక చిత్రంలో నటించడం ద్వారా ఆయన తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నాడు. తెలుగులో ఈ చిత్రాన్ని దిల్ రాజు విడుదల చేయబోతున్నారు. నవంబర్ 4న ప్రత్యేక పెయిడ్ ప్రీమియర్స్‌తో మొదలు పెట్టి, 5వ తేదీకి పూర్తిస్థాయిలో సినిమా హాళ్లలోకి 'రామాయణ పార్ట్-1'ను తీసుకురాబోతున్నారు.

మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ కాలానికి తగి నట్లుగా తనను తాను మార్చుకుంటూ సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారు. బాబి దర్శకత్వంలో వస్తున్న కాక చిత్రంలో ప్రేక్షకులు పూర్తిగా కొత్త చిరంజీవిని చూడబోతున్నారు. ఈ మేరకు బాబి, ప్రేక్షకులకు హామీ ఇస్తున్నాడు. చిరంజీవిలోని సరికొత్త నటుడిని ఈ సినిమా ద్వారా దర్శకుడు ఆవిష్కరించబోతున్నాడు. దశాబ్దాల అనుభవం ఉన్నప్పటికీ, ఒక కొత్త నటుడిలా ఉత్సాహంగా ఆయన ఈ చిత్రంలో పాల్గొంటున్నారు.

ఈ చిత్రంలో చిరంజీవి రెండు పార్శ్వాల్లో కనిపించబోతున్నారనే ప్రచారం సాగుతోంది. ఒక పాత్రలో కూతురికి తండ్రిలా, మరో పాత్రలో మాఫియా డాన్‌గా కనిపిస్తారట. ఈ రెండు విభిన్న స్వభావాలు ఉన్న పాత్రల మధ్య ఆయన చూపించే వైవిధ్యం సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే 70 శాతం పూర్తయినట్లు తెలుస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 13న కాక చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా *కింగ్ 100* చిత్రంలో తననుతాను సరికొత్తగా ఆవిష్కరించుకో బోతున్నారు. తన గ్రేస్‌కు భిన్నంగా, పూర్తిగా విలక్షణమైన పాత్రలను ఆయన ఈ చిత్రంలో ఎంచుకున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా విభిన్నమైన కథాంశాలతో ప్రయోగాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ముందుం టారు. ఈ సినిమాతో ఆయన తనలోని మరో అద్భుతమైన నటుడిని బయటకు తీస్తున్నారు.

ఈ చిత్రంలో నాగార్జున రెండు విభిన్న రూపాల్లో కనిపించనున్నారు. ఒక షేడ్‌లో సాధారణ మధ్యతరగతి వ్యక్తిగా సామాన్యుల కష్టాలను ప్రతిబింబించనున్నారు. మరో పార్శ్వంలో అత్యంత ధనవంతుడైన కోటీశ్వరుడిగా విలాసవంతమైన జీవితాన్ని గడిపే వ్యక్తిగా కనిపిస్తారు. ఈ రెండు విపరీత ధృవాల మధ్య సాగే భావోద్వేగ ప్రయాణం ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా ఈసారి తన మాస్ ఇమేజ్‌ను కాకుండా, ఫౌజీ కథను నమ్మారు. ఇందులో ఆయన ఇప్పటివరకు పోషించని విలక్షణ పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో కలకాలం నిలిచిపోతుందని నిర్మాత మైత్రీ రవి చెబుతున్నారు. ప్రభాస్ కేవలం భారీ యాక్షన్ సినిమాలే కాకుండా, ఇలాంటి హృద్యమైన కథాంశాలను కూడా అలవోకగా చేయగలడని ఈ చిత్రం నిరూపించనుంది. ఇందులో ప్రభాస్ నటన ప్రేక్షకుల హృదయాల్ని హత్తుకుంటుందని చెబుతున్నారాయన.

ఈ చిత్రంలో ప్రభాస్ ఒక బ్రాహ్మణ యువకుడి షేడ్‌లో కనిపించనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పోస్టర్ కూడా విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఆయన చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఈ అవతారం ఉంది. ఆ పాత్ర తాలూక నడక, నడత అన్నీ ప్రత్యేకంగా ఉండేలా దర్శకుడు హను రాఘవపూడి స్క్రిప్ట్

రాశాడు. ఈ వైవిధ్యమైన పాత్ర ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

దర్శక ధీరుడు రాజమౌళి చేతిలో రూపుదిద్దుకుంటున్న వారణాసి చిత్రంలో మహేష్‌బాబు పూర్తిగా తన స్టార్‌డమ్‌ని పక్కన పెట్టేశారు. రుద్ర పాత్రలో ఆయన పూర్తిగా ఒదిగిపోయారని జక్కన్న స్వయంగా చెబుతున్నారు. ప్రపంచ స్థాయి కథాంశం, టైమ్ ట్రావెల్ కాన్సెప్టుతో వస్తున్న ఈ చిత్రంలో మహేష్ నటన నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని సమాచారం. తనకున్న గ్లామర్ ఇమేజ్‌ని పక్కన పెట్టి, కేవలం పాత్ర కోసం మహేశ్ పడిన తపన తెరపై కనిపిస్తుందంటున్నారు జక్కన్న.

రుద్ర పాత్ర కోసం మహేష్‌బాబు తన హెయిర్ స్టైల్, గెటప్ పూర్తిగా మార్చుకున్నారు. ఆ పాత్ర కోసం ఆయన శారీరకంగా కూడా ఎంతో కష్టపడ్డారు. రాజమౌళి అడుగుజాడల్లో నడుస్తూ, ఆ పాత్ర డిమాండ్ చేసిన ప్రతి చిన్న అంశానికి ఆయన ప్రాధాన్యతనిచ్చారు. ఈ చిత్రం కేవలం కమర్షియల్ విజయం సాధించడమే కాకుండా, భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక మైలు

రాయిగా నిలవడానికి అన్ని అవకాశాలున్నాయి. మహేష్ చూపిస్తున్న అంకితభావం అలాంటిది.

యువ నటుడు సాయిదుర్గతేజ్ కూడా పాత్రలకే ప్రాధాన్యమిస్తున్నాడు. సంబరాల ఏటిగట్టు చిత్రంలో అత్యంత విలక్షణమైన పాత్ర పోషిస్తున్నాడు. రొటీన్ కమర్షియల్ జానర్‌కు దూరంగా, పూర్తిగా కథా బలమున్న కథను అతడు ఎంచుకున్నాడు. తన కెరీర్‌లో ఎన్నడూ చేయని విభిన్నమైన నేపథ్యాన్ని ఈ సినిమా ద్వారా ఆయన ఎంచుకోవడం విశేషం.

ఈ చిత్రంలోని పాత్ర, సాయిదుర్గతేజ్‌ను నటుడిగా మరో మెట్టు పైకి తీసుకెళ్తుందని యూనిట్ చెబుతోంది. నటనలో ఆయన పరిపక్వతను సంబరాల ఏటిగట్టు చిత్రంలో ప్రేక్షకులు చూస్తారంట. ఆ పాత్ర ద్వారా సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఇవ్వడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడు.

ఈ చిత్రాలు, అందులో పాత్రలు, హీరోలు ఈ కథల్ని ఒప్పుకున్న విధానాన్ని గమనిస్తే, తెలుగు చిత్రసీమలో హీరోల ఆలోచనావిధానం మారినట్టు స్పష్టంగా అర్థమవుతోంది. ఒకప్పట్లా మాస్ మసాలా సినిమాలు కాకుండా, కథకు ప్రాధాన్యమిస్తూ, క్రేజ్‌ను రెండో స్థానానికి నెడుతూ, సినిమాలు అంగీకరిస్తున్నారు మన కథనాయకులు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

TANA Member Benefits





Car Rentals

Enterprise and National Car Rental
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

Budget Car Rental: CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

Avis Car Rental: CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

Dollar Car Rental: CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Thrifty Car Rental: CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Hotel and Hospitality

Hyatt Group: Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

IHG Group: Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

Choice Group: Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

Residential Services

Sherwin Williams:
Corporate Account# 7901-4243-4
Upto 60% off

Mattress Firm: Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

Automobile

Discount Tires: Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

Mavis Tires: Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

Jiffy Lube: Corporate Account 13081634
15% off oil changes

Valvoline: Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

Take 5: Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

NAPA Autoparts: Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt